

వరద వీడింది.. నష్టం మిగిలింది

- బాసరలో తగ్గిన వరద
- ముంపు ప్రాంతాల్లో బురద, చెత్తా చెదారం
- వేల ఎకరాల్లో దెబ్బతిన్న పంట
- రెండు రోజుల పాటు వరదలోనే దుకాణాలు, వాహనాలు
- ప్రారంభమైన రైళ్ల రాకపోకలు



వరద దాటికి దెబ్బతిన్న గోదావరి తీరంలో గల గంగామాత గద్దె



ఇంకా నీటిలోనే గోదావరి అమ్మవారి ఆలయం రహదారి



గోదావరి పరివాహక ప్రాంతంలో గల వ్యవసాయ భూమిలో నిండిన ఉన్న నీరు

బాసర, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి) : శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు బ్యాక్ వాటర్ వరద బాసర ప్రాంతాన్ని అతలాకుతలం చేసింది. బాసరతోపాటు మండలంలోని ఆయా గ్రామాల పరిదిలో బీభత్సం సృష్టించింది. వరద నీరు నివాసాలను, వ్యాపార సముదాయాలను పంట పొలాలను ముంచెత్తి ప్రజలను ఆందోళనకు గురిచేసింది. ఆదివారం వరద పూర్తిగా తగ్గిన బురద, చెత్తచెదారం మిగిలిచి ప్రజలను కష్టాలను మరింత పెంచింది. ఒకవైపు వరద తగ్గిందనే సంతోషంలోనే మరోవైపు పేరుకున్న మురికిని తొలగించు పనిలో నిమగ్నమయ్యారు. కలెక్టర్ అభిలాష అభినవ్ వరద నష్టంపై వివరాలు సేకరించాలని అధికారులను ఆదేశించారు.

రైతుల కష్టం గంగపాలు

వరద బాసర ప్రాంత రైతులను కోలుకో లేకుండా దెబ్బతీసింది. వేల ఎకరాల్లో పంటలను నిండాముంచింది. బాసరతో పాటు మండలంలోని బిదరెల్లి, కిర్గుల్(కే), ఓనికొట సాలాపూర్ సావర్గం కిర్గుల్(కే) గ్రామాల పరిధిలో రైతులు ఈ వరదతో నష్టపోయారు. ఒక బాసర మండల పరిధిలో 6వేల ఎకరాల వరకు పంట నష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనా. రైతులు పాక్షికంగా కాకుండా పూర్తిగా వందల ఎకరాలు నీట మునిగాయి. కోలుకో లేకుండా ముప్పు వాటిల్లింది. నదికి మూడు కిలోమీటర్ల వరకు వరద విస్తరించడంతో నష్ట తీవ్రత పెరిగింది. దీనికి తోడు గోదావరిలో కలిసే బీదర్ వెళ్లి వాగు వరదతో మరి కొంత మంది రైతుల పంట చైన్లు నీట మునిగాయి. గతంలో ఎన్నడు లేని విధంగా మండల రైతులను ఈ సారి వరద నిండా ముంచింది. పత్తి సోయాబీన్ వరి పంటలు వేల ఎకరాల్లో నీట మునిగాయి. ఇందులో సోయాబీన్ పంట మూడు వారాల్లో చేతికి అందే దశలో సోయాబీన్ పంట మూడు వారల్లో ల్లో చేతికి అందే దశలో వరద పాలు కావడంతో థైతులలు ఆవేదనకు గురవుతున్నారు. కౌలు రైతుల పరిస్థితి మరింత దారుణం ఇటు కౌలు, అటు పెట్టుబడి ఊెండు విధాలుగా నష్టపోయారు.

అంతా బురదే..

ఆదివారం ఉదయం కల్లా వరద నీరు అంతా వెనక్కి వెళ్లిపోయింది. రెండు రోజుల పాటు ఆందోళనకు గురి చేసిన వరద త్గడంతో బాసర వాసులు ఊపిరి పీల్చుకున్నారు. కాని ముంపు ప్రాంతమంతా బురదమయంగా మారింది. నీటి మునిగిన లోతట్టు నివాసాల్లో బూడిద పేరుకు పోయింది. అమ్మవారి ఆలయం వద్దగల నీట మునిగిన లాడ్జీలు, నివాసాలు దుకాణాల్లో బురదను తొలగించి శుభ్రం చేసే పనిలో నిమగ్నమయ్యారు. ఆలయ పరిసరాల్లో ముంపు ప్రాంతమంతా దుర్వాసన ఆవరించింది. వరదల్లో పలు వాహనాలు దెబ్బతిన్నాయి. నాలుగుకార్లు ల, ట్రాక్టర్లు, ద్విచక్రవాహనాలు, రెండురోజులపాటు వరద నీటిలోనే ఉండిపోయాయి. లాడ్జీల వద్ద ఉన్న జనరేటర్లు చెడిపోయాయి.

ప్రారంభమైన రైళ్ల రాకపోకలు

బాసర మీదుగా రెండు రోజులు పాటు నిలిచి పోయిన రైళ్ల రాకపోకలు అధికారులను పునరుద్దరించారు. గోదావరిలో ప్రమాదకర స్థాయి దాటి నీటి ప్రవాహనం ఉండడంతో వంతెన భద్రతను దృష్టిలో ఉంచుకొని అధికారులు రైళ్లను నిలిపివేశారు. నదిలో నీటి ప్రభావం తగ్గ డంతో రైళ్ల రాకపోకలను ప్రారంభించారు. ఆదివారం ఉదయం నుంచి యధావిధిగా రైళ్లు నడిచాయి. కాకపోతే గోదావరి రైల్వే వంతెన వద్ద రైళ్ల స్పీడును 35కు మించకుండా వెళ్తున్నాయి.

సాయం కోసం ఎదురుచూపులు

వరదతో నష్టపోయిన బాధితులు ప్రభుత్వం సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. ఒక్కొక్క రైతు పది నుంచి 100 ఎకరాల వరకు కూడా నష్టపోయారు. ఆలయం వద్ద ఉన్న దుకాణాదారులు ప్రభుత్వం ఆదుకుంటుందని ఆశగా ఉన్నారు. నష్టపోయిన వారికి అధికారులు గుర్తించి ప్రభుత్వం నుండి పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రభుత్వం చేయూత అందించకుంటే ముఖ్యంగా రైత న్నలు కోలుకునే పరిస్థితి లేదు. అయితే కలెక్టర్ అభిలాష అభినవ్ మాత్రం నష్టపోయిన రైతులందరినీ ఆదుకుంటామని ప్రకటించారు. అయితే ఇప్పటికే జిల్లా అధికారులను పంటనష్టం వివరాలపై నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.



బురదతో నిండిన ఇల్లు

మూడు రోజులు తినకుండా ఉన్నాం

• అనసూయ, బాసర

వరదలో రోడ్డంతా మునిగి పోయింది. మేము అద్దె ఇల్లు పై అంతస్తులో ఉన్నాం. మూడు రోజుల పాటు చీకటిలో ఎలాంటి ఆహారం లేకుండా గడిపాం. కౌలుకు తీసుకొ ని చేసిన 100 ఎకరాల భూమి వరదలో ము నిగిపోయింది. దాదాపు రూ. లక్షల నష్టం వాటిల్లింది. ప్రభుత్వమే ఆదుకోవాలి

30 ఎకరాల్లో నీట మునిగింది

• చంద్రశేఖర్, రైతు



వరద వల్ల 30 ఎకరాల పత్తి సోయాబీన్ పంట నీట మునిగింది. నెల రోజుల్లో సోయాబీన్ పంట కోతకు వచ్చేది. ఇంతలోనే వరద రావడంతో పూర్తిగా నేలపాలైంది.



కొట్టుకుపోయిన ఆయిల్ పామ్ చెట్లను పరిశీలిస్తున్న దృశ్యం

దెబ్బతిన్న ఆయిల్‌పామ్ పంటను పరిశీలించిన అధికారులు

నర్సాపూర్(జి), ఆగస్టు31 (ఆంధ్రజ్యోతి): మండలంలో దేవుని చెరువు కట్ట తెగిపోవడంతో మూడు ఎకరాల ఆయిల్‌పామ్ పంట నీట మునిగి దెబ్బతినడంతో హార్టికల్చర్ అధికారులు పరిశీలించి నష్టాన్ని అంచనా వేశారు. హార్టికల్చర్ అధికారిణి సముద్రాల సౌమ్య, క్లస్టర్ ఆఫీసర్ అముదారి శ్రీనివాస్ దెబ్బతిన్న పొలాలను పరిశీలించారు. రాకొండె పుష్ప, లత, పెండ్కర్ శకుంతల అనే ముగ్గురు రైతులకు చెందిన పొలాల్లో ఆయిల్ పామ్ చెట్లు, డ్రిప్ పైప్‌లైన్ పూర్తిగా ధ్వంసమయ్యాయని గుర్తించారు. అధికారులు రైతుల వివరాలను నమోదు చేసుకుని, నష్టంపై సమగ్ర నివేదికను ఉన్నతాధికారులకు పంపనున్నట్లు తెలిపారు. వరదతో తాము నష్టపోయామని, ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరారు.

పెన్షన్ విద్రోహ దినాన్ని విజయవంతం చేయండి

• సీపీఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కృష్ణారావు

నిర్మల్ టౌన్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా సీపీఎస్ ఉద్యోగుల సంఘంతోపాటుగా తెలంగాణ ఉద్యోగుల జేపీసీ, పీఆర్‌టీయూ ఉపాధ్యాయ సంఘం రాజధానిలో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని, విజయవంతం చేయాల్సిన బాధ్యత ఉద్యోగ, ఉపాధ్యాయులపై ఉందని సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు కృష్ణారావు కోరారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ జిల్లాలో నిరసన కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాతపెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో హామీ ఇచ్చిందని, తదనుగుణంగా వెంటనే ముఖ్యమంత్రి సీపీఎస్ రద్దు చేయాలని కోరారు. ఈ విధానంతో 2లక్షల పైచిలుకు మంది ఉద్యోగ, ఉపాధ్యాయుల సామాజిక, ఆర్థిక భద్రతకు ముప్పు వచ్చిందని ఆవేదన వ్యక్తంచేశారు. సీపీఎస్ రద్దు చేస్తే ఏటా రూ.3వేల కోట్లు ఆదా అవుతాయని ఆయన స్పష్టంచేశారు. కుటుంబ పెన్షన్ జీవోకు సవరణ చేసి బేషరతుగా ఇవ్వాలని కోరారు. భారీ సంఖ్యలో హాజరై ఉద్యోగ, ఉపాధ్యాయుల ఐక్యతను చాటాలన్నారు.

కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ కోఆర్డినేటర్ ఫాజిల్ హాష్మీ

నిర్మల్‌రూరల్, ఆగస్టు31 (ఆంధ్రజ్యోతి): యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో డీసీసీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరిరావు నాయకత్వంలో ఫాజిల్ హాష్మీకి నిర్మల్ అసెంబ్లీ కోఆర్డినేటర్‌గా బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సోమభీమ్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అయ్యన్నగారి పోశెట్టి, మాజీ డీసీసీ అధ్యక్షుడు అజార్ హుస్సేన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అడ్వైజర్ కొట్టే శేఖర్, కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ యూత్ అధ్యక్షులు సయ్యద్ అర్షద్, కలీం, అద్నాన్ సజ్జద్, అలీం, తదితరులు పాల్గొన్నారు.

సహాయ వెల్ఫేర్ సొసైటీ నూతన కార్యవర్గం ఎన్నిక

నిర్మల్ చైన్‌గేట్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): నిర్మల్ పట్టణంలోని దివ్య గార్డెన్‌లో సహాయ వెల్ఫేర్ సొసైటీ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎర్రవోతు సోమేష్, గౌరవ అధ్యక్షుడిగా అల్లం భాస్కర్, గోనె రాజు, జనరల్ సెక్రటరీగా పూదరి శ్రీను, ఉపాధ్యక్షులుగా సంతోష్, విశాల్, ట్రెజరీ విజయ భాస్కర్‌ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.



ఇనుప చువ్వలతో రక్షణ కంచెను ఏర్పాటు చేయిస్తున్న దృశ్యం

బాధనకుర్తి వంతెన రక్షణ గోడకు తాత్కాలిక మరమ్మతులు

ఖానాపూర్, ఆగస్టు31 (ఆంధ్రజ్యోతి): నిర్మల్, జగిత్యాల జిల్లాల సరిహద్దు గ్రామమైన బాదనకుర్తి వద్ద గోదావరి నదిపై నిర్మించిన వంతెన రక్షణ గోడకు ఆదివారం ఖానాపూర్ డీఎస్ మార్ట్ నిర్వాహకులు మరమ్మతులు నిర్వహించారు. గత ఏడాదికాలంగా రక్షణ గోడ సుమారు 20 ఫీట్లకు పైగా కూలిపోవడంతో కేవలం కర్రలతో దానికి అడ్డుగా కంచె నిర్మించారు. ప్రమాదం పొంది ఉందని ఇటీవల సోషల్ మీడియాలో ఓ వీడియో జోరుగా ప్రచారం అవ్వడంతో ఖానాపూర్‌కు చెందిన డీఎస్ మార్ట్ నిర్వాహకులు గాండ్ల శ్రీనివాస్, ఆమెడ దేవేందర్, నరాల దాసు, ఆమెడ శ్రీధర్, వినీష్‌లు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆ రక్షణ గోడకు మరమ్మతులు చేపట్టారు.

మున్సిపల్ సిబ్బందికి దుస్తుల పంపిణీ



దుస్తులను అందజేస్తున్న జాన్సన్ నాయక్

ఖానాపూర్,ఆగస్టు31 (ఆంధ్రజ్యోతి): జనని ఫౌండేషన్ చైర్మన్ తోట సుమిత్ ఆధ్వర్యంలో ఖానాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులను జాన్సన్‌నాయక్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. వైద్య, ఆరోగ్యశాఖలో 35ఏళ్లపాటు విశిష్ట సేవలు అందించి ఇందిరా -సామాజిక కార్యకర్తగా ఆమె భర్త భీమేశ్వర్ దంపతుల సేవలు ఆదర్శనీయమని బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్ నాయక్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని ఏఎంకే ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన తోట ఇందిరా పదవీ విరమణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో పలువురు రాజకీయ నాయకులు, ప్రముఖులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

రెండు పడకల గృహాల పరిశీలన

నిర్మల్‌రూరల్, ఆగస్టు31 (ఆంధ్రజ్యోతి): సీపీఎం ఆధ్వర్యంలో మహాలక్ష్మి వాడలోని రెండు పడకల గృహాలు సందర్శించినట్లు సీపీఎం పట్టణ కార్యదర్శి తొడసం శంభు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు పడకల గృహాల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ప్లంబింగ్ లీకేజీల కారణంగా గోడలలో తేమ చేరుతుందన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి గౌతమ్ కృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు పసిఉద్దీన్, గంగారాం, దిగంబర్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సందర్శనకు వెళ్తున్న నాయకులు



అధైర్య పడొద్దు.. ప్రభుత్వం ఆదుకుంటుంది

• నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరి రావు



నీట మునిగిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న శ్రీహరి రావు



కోతకు గురైన రోడ్డును పరిశీలిస్తున్న దృశ్యం

మామడ, ఆగస్టు31 (ఆంధ్రజ్యోతి): రైతులు అధైర్య పడొద్దని, ప్రభుత్వం బాధితులను ఆదుకుంటుందని నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరి రావు అన్నారు. మామడ మండలంలోని కమల్‌కోట్, పొన్కల్, నల్గుర్తి గ్రామాల్లో వర్షాలతో నీట మునిగిన ప్రాంతాల్లో పరిశీలించారు. అనంతరం రైతులతో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు మేలు జరుగుతుందని ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. ప్రతీ రైతుకు నష్టపరిహారం అందేలా ప్రభుత్వానికి నివేదిక పంపించాలని అధికారులకు ముఖ్యమంత్రి తెలిపారని గుర్తుచేశారు. అనంతరం పొన్కల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన ఆయనను డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు పరామర్శించారు. ఆయనవెంట మండల మాజీ వైస్ ఎంపీపీ లింగారెడ్డి, రైతు సమన్వయ సమితి మాజీ మండల అధ్యక్షులు గంగారెడ్డి, మాజీ ఎంపీటీసీలు పడాల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, తదితరులున్నారు.

కోతకు గురైన నందన్ రహదారి పరిశీలన

నర్సాపూర్(జి): మండలంలో గత కొద్దిరోజులుగా కురుస్తున్న భారీవర్షాలకు దేవుని చెరువుకట్ట తెగిపోవడంతో నందన్ గ్రామం వద్ద రహదారి కోతకు గురైంది. ఈ విషయం తెలుసుకున్న నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరిరావు చెరువుకట్టను పరిశీలించారు. చెరువుకట్ట తెగిపోవడం వల్ల వరద నీరు సమీపంలోని పంట పొలాల్లోకి చేరి తీవ్ర నష్టం వాటిల్లిందని స్థానికులు తెలిపారు. నీట ము నిగిన పంటలను, వరిపంటల్లో పేరుకుపోయిన ఇసుక మేటలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. వారికి ధైర్యం చెప్పారు. చెరువుకట్ట మరమ్మతులు పనులను చేపట్టాలని, నష్టపోయిన రైతులను గుర్తించి వారికి తగిన నష్టపరిహారం అందించేందుకు కృషిచేయాలని ఉద్యానవన (హార్టికల్చర్) అధికారులకు సూచించారు. ఆయన వెంట ఏఎంసీ చైర్మన్ భీమ్ రెడ్డి, దిలావర్‌పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సాగర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ అనిల్, నర్సాపూర్(జి) మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం ఇంద్రకరణ్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు అజీమ్, ఉమామహేశ్వర్, గజ్జారాం, కార్యకర్తలు పాల్గొన్నారు.

గోదావరి నదికి వెళ్లే దారిని బాగుచేయాలి

ముథోల్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి) : భారీ వర్షాలకు ధ్వంసమైన ఆష్టా గోదావరి నదికి వెళ్లే పుష్కర ఘాట్, నదికి ఆనుకుని ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్ ఇంటెక్ వెల్‌కి వెళ్లేదారి వరదతో కోతకు గురైందని ముథోల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రావుల శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. మండలంలోని ఆష్టాలో పంటపొలాలకు వెళ్లే ప్రధాన రోడ్డు గోదావరి నదికి ఆనుకుని ఉండడంతో వరదకు పూర్తిగా దెబ్బతిన్నదని, పొలాల్లో నీరు చేరడంతో వందల ఎకరాల్లో చేతి కొచ్చిన సోయాపంటతోపాటు పత్తిపంట సైతం నీట మునిగిందని పేర్కొన్నారు. ఈ రోడ్డు వెంబడే రాకపోకలు కొనసాగిస్తూ ఎంతో మంది మత్స్యకారులు జీవనోపాధి కొనసాగించేవారని తెలిపారు. అలాంటి వారికి ఇప్పుడున్న పరిస్థితులు ప్రతికూలంగా మారడంతో వారి జీవనోపాధికి తీవ్రనష్టం వాటిల్లిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇరిగేషన్ ఇంటెక్ వెల్‌కి వెళ్లేదారి సైతం కోతకు గురైందని, నీటిపారుదల శాఖ సిబ్బంది, ఉన్నతాధికారులు నష్టంపై నివేదిక తయారు చేసి సమస్య పరిష్కారానికి మార్గం చూపాలని కోరారు. ఈవిషయాన్ని జిల్లా ఇన్‌చా ర్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, మాజీకేంద్ర మం త్రి వేణు గోపాలచారి, మాజీఎమ్మెల్యే నారాయణ రావు పటేల్ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు పేర్కొన్నారు.

తోరి చెరువును పరిశీలించిన అధికారులు

ముథోల్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఎడ్‌బిడ్ గ్రామంలో గల తోరి చెరువును ఎంపీడీవో శివ కుమార్, ఇరిగేషన్ ఏఈఈ దేవేందర్, ఆర్‌ఐ నారాయణ రావు పటేల్ ఆదివారం పరిశీలించారు. గత నాలుగు రోజులుగా కురిసిన వర్షాలతో చెరువు పూర్తిగా నిండి, ప్రమాదపు అంచుకు చేరింది. దీంతో ఈ విషయాన్ని వరద సమస్యలపై నిర్మల్ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన టోల్‌ఫ్రీ నెంబర్‌కు స్థానికులు ఫిర్యాదు చేశారు. దీంతో సంబంధిత అధికారులు వెళ్లి చెరువును పరిశీలించారు. ముందు జాగ్రత్త చర్యగా చెరువుకు గండి పడకుండా ఇసుక బస్తాలు నింపి వేస్తామని అధికారులు పేర్కొన్నారు. గతంలో మిషన్ కాకతీయ పథకంలో చెరువు పనులు సక్రమంగా చేయకపోవడంతో ఈ సమస్య తలెత్తిందని పలువురు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రావుల గంగారెడ్డి, ఆయకట్టు రైతులు, స్థానికులు పాల్గొన్నారు.



పోలీసులు గుర్తించిన ధ్రువపత్రాలు లేని వాహనాలు

రాంనగర్‌లో కమ్యూనిటీ కాంటాక్ట్

నిర్మల్‌రూరల్, ఆగస్టు31 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని రాంనగర్‌కాలనీలో కమ్యూనిటీ కాంటాక్ట్ నిర్వహించినట్లు పట్టణ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ధ్రువపత్రాలు లేని 65 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని, సంబంధిత నిబంధనల ప్రకారం జరిమానాలు విధించినట్లు తెలిపారు. సైబర్ నేరాలు, నిషేధిత మత్తుపదార్థాల వినియోగం, మద్యం సేవనం, మైనర్లతో వాహనాలు నడపడం వంటి సమస్యలపై ప్రజలకు విపులంగా అవగాహన కల్పించినట్లు తెలిపారు. అలాగే ఆస్తి సంబంధ నేరాల నివారణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని తెలిపారు. రాబోయే గణపతి నిమజ్జన యాత్రలో డీజేల వినియోగాన్ని పూర్తిగా నిషేధించామని, వాటి వలన కలిగే దుష్పరిణామాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు సంజీవ్, అజయ్, సాదిక్, గంగాధర్, శ్రావణి, పోలీస్ స్టేషన్ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

బాసర ఆలయానికి స్పెషల్ ఆఫీసర్

- అదనపు బాధ్యతలు అప్పగిస్తూ కలెక్టర్ అభిలాష అభినవ్ ఉత్తర్వులు

బాసర, ఆగస్టు31 (ఆంధ్రజ్యోతి) : బాసర జ్ఞాన సరస్వతి దేవస్థానానికి స్పెషల్ ఆఫీసర్‌గా అజ్మీరా సంకేత్‌కుమార్‌ను నియమిస్తూ నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్ శనివారం రాత్రి ఉత్తర్వులు జారీచేశారు. పది నెలల నుంచి ఆలయ ఇన్‌చార్జీ ఈవోగా కీసర గుట్ట ఈవో సుధాకర్‌రెడ్డి విధులు నిర్వహిస్తున్నారు. ఇక్కడ పని చేసిన విజయరామరావు దీర్ఘకాలిక సెలవుతో వెళ్లడంతో గతనవరాత్రి ఉత్సవాల సందర్భంగా తాత్కాలికంగా సుధాకర్‌రెడ్డి బాధ్యతలు చేపట్టారు. దేవరధ్యక ఉన్నతాధికారులు నెలరోజుల కోసం అని ఆయనను పంపించి దాదాపు ఏడాది గడుస్తున్నా రెగ్యూలర్ నియమించలేదు. లేకపోవడంతో పర్యవేక్షణ లోపం అభివృద్ధిపై ప్రభావం పడింది. పాలన కూడా గాడి తప్పిందన్న విమర్శలు లేకపోలేదు. దీంతో ఆలయ అభివృద్ధికి కోసం స్పెషల్ ఆఫీసర్‌గా ఐఎస్‌ఎస్ అధికారిని నియమించాలన్నా ప్రతిపాదనలు చాలారోజులనుంచి పెండింగ్‌లో ఉండేది. కలెక్టర్ ఈ విషయంలో చొరవ చూపి ఆలయ అభివృద్ధి కోసం భైంసా సబ్ కలెక్టర్ ఆజ్మీరా సంకేత్‌కుమార్‌ను బాసర ఆలయ స్పెషల్ ఆఫీసర్‌గా నియమించారు.

'మా పశువులను కాపాడండి'

లక్ష్మణచాంద, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): భారీ వర్షాలు, వరద కారణంగా మండలంలోని మునిపెల్లి గ్రామానికి చెందిన 300లకు పైగా గేదెలు గత నాలుగు రోజులుగా కుర్రు (గోదావరి మధ్యలో గల గడ్డి భూమి) పైననే ఉంటున్నాయి. గోదావరి నది ఉప్పొంగి ప్రవహిస్తుండడంతో ఆ గేదెలు గ్రామంలోకి రాలేని పరిస్థితి నెలకొంది. వరదలో రోజుకొక గేదె కొట్టుకపోయి చనిపోతున్నాయని, గేదెలు రాని కారణంగా వాటి పిల్లలు బెంగతో అరుస్తున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ పశువులను కాపాడాలని రైతులు అధికారులను కోరుతున్నారు.

గజ్జెలమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తజనం

కుంటాల, ఆగస్టు31 (ఆంధ్రజ్యోతి): కుంటాల స్థానిక గజ్జెలమ్మ ఆలయానికి ఆదివారం భక్తజనం పోటెత్తింది. మండలంలోని ఆయా గ్రామాల్లోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గజ్జలమ్మకు నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.



పూజలు చేస్తున్న భక్తులు

అన్న బాహు సాఠే సేవలు స్ఫూర్తిదాయకం


నార్నూర్‌లో సాఠే విగ్రహానికి పూలమాలలు వేస్తున్న నాయకులు

● సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర కార్యదర్శి గజానంద్ నాయక్

నార్నూర్ రూరల్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): సాహిత్య సామ్రాట్ అన్నా బాహు సాఠే సేవలు స్ఫూర్తిదాయకం అని సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర కార్యదర్శి బి.గజానంద్ నాయక్ అన్నారు. మండల కేంద్రంలో 105వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. సాఠే విగ్రహానికి సీఐ పి.ప్రభాకర్, గ్రామస్థులతో కలిసి పూలమల వేశారు. జెండా ఆవిష్కరించారు అణగారిన వర్గాల కోసం పోరాడిన సాఠే.. సమాజం కోసం ఆయన చేసిన మంచి పనులను గుర్తు చేశారు. దేశ ప్రజల కోసం తన సాహిత్యంతో సమాజాన్ని జాగృతం చేసిన గొప్ప వ్యక్తి అని పలువురు కొనియాడారు. ఆ మహనీయుడి ఆశయాలను కొనసాగించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. వారి వెంట దళిత రత్న అవార్డు గ్రహీత నర్సింగ్ మోరే, యశ్వంత్ రావు చవాన్, పాక్స్ ఇన్‌చార్జి ఛైర్మన్ సురేష్ ఆడె, షేక్ దాదే అల్లి, జ్ఞానోబా పుష్కర్, దిగంబర్ గైక్వాడ్, చంద్రశేఖర్ లోకండె, సయ్యద్ ఖాసిం, వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు గుంజ చిన్న, దళిత రత్న అవార్డు గ్రహీత కోరేల మహేందర్, బరకుంబే రాజు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ టౌన్: పట్టణంలోని సుభాష్‌నగర్‌లో సాహిత్య సాహిత్య డాక్టర్ అన్నా బాహు సాఠే 105వ జయంతి వేడుకలను సాఠే అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి సమర్పించారు. అసోసియేషన్ వ్యవస్థాపక నాయకుడు వాసుదేవ్ మాట్లాడుతూ.. గొప్ప సంఘ సంస్కర్త, సాహిత్య రత్న సాఠే కేవలం సంయుక్త మహారాష్ట్ర కోసమే కాకుండా.. తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకత, ఆనాటి నిజాం నిరంకుశ పాలనపై సాగించారని గుర్తు చేశారు. గొప్ప సంఘ సంస్కర్త సేవలను ప్రతీఒక్కరు స్మరించుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు డీకే నాందేవ్, అర్జున్, సురేందర్, రాహుల్ పాల్గొన్నారు.


ఆనంద్‌పూర్‌లో పత్తి పంటను పరిశీలిస్తున్న కంది శ్రీనివాస్‌రెడ్డి

బాధిత రైతులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుంది : కంది

జైనథ్, ఆగస్టు 31(ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ జిల్లాతో పాటు ఆదిలాబాద్ నియోజకవర్గంలో భారీ వర్షాలు వరదల వల్ల పంటలు నష్టపోయిన రైతులను సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ అసెంబ్లీ ఇన్‌చార్జీ కంది శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం జైనథ్ మండలంలోని పెన్‌గంగానది వరద ముంపు గ్రామాలైన పెండల్‌వాడ, సాంగ్వి, ఆనంద్‌పూర్, కరంజి తదితర గ్రామాలను సందర్శించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా రైతులు నష్టపోయిన సోయా, కంది, పత్తి పంటలను ఎడ్లబండిపై పంట పొలాలకు వెళ్లి పరిశీలించారు. ఆనంద్‌పూర్ బ్రిడ్జిని, వర్షాలకు ఇళ్లు నష్టపోయిన బాధితులు, రైతులను పరామర్శించి వారికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గిమ్మా సంతోష్‌రావ్, అల్లూరి భూమారెడ్డి, జైనథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి అశోక్‌రెడ్డి, జైనథ్, పెండల్‌వాడ ఆలయ కమిటీ చైర్మన్‌లు ఎ.రుకేష్‌రెడ్డి, ఎన్.దయాకర్‌రెడ్డి, నాయకులు గడ్డం జగదీశ్‌రెడ్డి, రాకేష్, జి.పోతారెడ్డి, విఠల్‌రెడ్డి, క్రాప్రీ రాంరెడ్డి, వెంకట్‌రెడ్డి, కొండాగంగాధర్, వసంత్‌లతో పాటుపై గ్రామాల ముంపు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

'నకిలీ వస్తువులను అరికట్టేందుకు కృషి'

ఆదిలాబాద్ టౌన్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో నకిలీ వస్తువులను అరికట్టేందుకు తమ వంతుగా కృషి చేస్తున్నామని ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు దినేష్ మాటోలియా అన్నారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల నకిలీ ఘడి వాషింగ్ పౌడర్ మార్కెట్ లోకి వచ్చిందని, వాటిని పోలీసులు గుర్తించారని అన్నారు. నకిలీ వస్తువులను అరికట్టేందుకు తమ వంతుగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. నకిలీ వస్తువుల కారణంగా చిన్న వ్యాపారాలు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. నకిలిలను విక్రయించిన వారిపై తగు చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.

అలంకారప్రాయంగా.. ఆర్టీసీ డిపో

(5వ పేజీ తరువాయి...)

రీజియన్‌లో భైంసా, నిర్మల్, ఉట్నూర్, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాలలో ఆరు ఆర్టీసీ డిపోలో ఉన్నాయి. ఉన్న బస్సులతోనే లాభాలు వస్తున్నప్పటికీ ఉన్నతాధికారులు మాత్రం ఉట్నూర్ డిపో నష్టాల్లో ఉన్నట్లు అధికారిక లెక్కలు చూపుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ప్రస్తుతం రోజుకు రూ.6 నుంచి రూ.7లక్షల వరకు ఆదాయం వస్తుండగా.. ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం టికెట్లు ఎక్కువగా వస్తుండడంతో పురుష ప్రయాణికులు అంతగా ఈ బస్సులలో ప్రయాణించడం లేదని తెలుస్తుంది. ఆదిలాబాద్ డిపో నుంచి ఉట్నూర్ కు అధిక బస్సులు నడిపిస్తూ.. ఉండడం వల్ల ఉట్నూర్ డిపో బస్సులకు నష్టం వస్తున్నట్లు తెలుస్తుంది. డిపోలో సిబ్బంది కొరతతో కూడా ఇబ్బందులు ఉన్నాయి. 52 మంది డ్రైవర్లు ఉండాల్సి ఉండగా.. 47 మంది, 56 మంది కండక్టర్లు ఉండాల్సి ఉండగా.. 44 మంది మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. ఉట్నూర్‌లో పని చేయాల్సిన ఏడీసీ జిల్లా కేంద్రంలోని ఆర్‌ఎం ఆఫీసులో పని చేస్తూ ఉట్నూర్‌లో వేతనం పొందుతున్నారు. ఫలితంగా కండక్టర్, డ్రైవర్లకు అదనపు విధులు వేస్తూ బోనస్‌లు చెల్లించాల్సి వస్తు ఉన్నప్పటికీ.. ప్రయాణికుల కు అభద్రత భావం ఏర్పడే అవకాశాలు ఉన్నాయని ప్రజలు అంటున్నారు.

పల్లెలకు వెళ్లని 'పల్లె వెలుగులు'

మారుమూల పల్లెలకు రోడ్డు సౌకర్యాలు ఉన్నా.. ఆర్టీసీ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్థానిక అధికారులు పల్లె వెలుగు బస్సులను మారుమూల గ్రామీణ ప్రాంతాలకు నడిపించడం లేదు. ఫలితంగా గ్రామీణ గిరిజనులు ప్రభుత్వం ప్రారంభించిన మహాలక్ష్మి పథకాన్ని సరిగ్గా వినియోగించుకోవడం లేదని చెప్పవచ్చు. ఉట్నూర్, ఇంద్రవెల్లి, నార్నూర్, సిరికొండ, ఇచ్చోడ, బోథ్, గాదిగూడ, లింగాపూర్, సిరిపూర్, కెరమెరి, కడెం మండలాల్లోని గ్రామాలకు రోడ్డు సౌకర్యాలు ఉన్నా.. ఆర్టీసీ అధికారులు రోడ్డు మ్యాపులు చేసి బస్సు సౌకర్యాలు కల్పించాల్సి ఉన్న నడిపించడం లేదన్న ఆరోపణలు వస్తున్నాయి. లింగాపూర్, సిరూపూర్(యు), ప్రాంతాలకు కెరమెరి మండలం అనార్‌పెల్లి మీదుగా నార్నూర్, గాదిగూడ మండలాలకు బస్సులను నడిపించే వీలుంది. కానీ ఈ ప్రాంతంలో ప్రజలు ఆటోలపై ఆధారపడి ఉండడంతో ఆర్టీసీ అధికారులు బస్సులను నడిపించడం లేదు. దీంతో ఉట్నూర్ డిపో ఏర్పాటు చేసినా.. గిరిజనులకు రవాణా సేవలు అందుబాటులోకి రావడం లేదని గిరిజన ప్రాంతాల ప్రజలు వాపోతున్నారు.

దూర ప్రాంతాలకు బస్సులు నడపాలి

ఉమ్మడి జిల్లాలోని ఏజెన్సీ కేంద్రంగా ఉన్న ఉట్నూర్ నుంచి దూర ప్రాంతాలకు వెళ్లే బస్సు సర్వీసులను ప్రారంభించాల్సిన అవసరం ఉందని ప్రజలు అంటున్నారు. డిపో ప్రారంభంలో ఉట్నూర్ నుంచి హైదరాబాద్ జగిత్యాల, నిజామాబాద్, చెన్నూర్, వేములవాడ, ప్రాంతాలకు ఎక్స్‌ప్రెస్ సర్వీసులు నడిచేవి. అయితే, డిపో పునరుద్ధరణ తర్వాత ఎక్స్‌ప్రెస్ బస్సులను పూర్తిగా నిలిపివేసిన అధికారులు.. ఇప్పుడిప్పుడే ఎక్స్‌ప్రెస్ షెడ్యూల్లు కేటాయిస్తున్నప్పటికీ ఎక్స్‌ప్రెస్ బస్సులను మాత్రం ఇవ్వడం లేదని తెలుస్తుంది. ఉట్నూర్ డిపోకు ఇటీవల రీజినల్ కార్యాలయం నుంచి కొత్తగా ఏడు ఎక్స్‌ప్రెస్ షెడ్యూళ్లు ఇచ్చినప్పటికీ.. రెండు ఎక్స్‌ప్రెస్ సర్వీసు లతో పాటు ఐదు కొత్తపల్లె వెలుగు బస్సులను కేటాయించారని తెలుస్తుంది. ఉట్నూర్ డిపో నుంచి నిజామాబాద్, వేములవాడ, జగిత్యాల, చెన్నూర్, పూసద్, నాందెడ్ ఎక్స్‌ప్రెస్ సర్వీసులను పునరుద్ధరించాల్సిన అవసరం ఉంది.

'పల్లె వెలుగు'లే ఎక్స్‌ప్రెస్‌లు..

ఉట్నూర్ డిపో నుంచి పల్లె వెలుగు బస్సులకు ఎక్స్‌ప్రెస్ బోర్డులు పెట్టి ప్రయాణికులను ఆర్టీసీ దోచుకుంటుందని విమర్శలు వస్తున్నాయి. ఉట్నూర్ నుంచి కరీంనగర్‌కు, మంచిర్యాలకు, ఆదిలాబాద్‌కు డిపోలోని 0020, 194, 0084, 3865, 3864 పల్లె వెలుగు సర్వీసులకు ఎక్స్‌ప్రెస్ బోర్డు లు పెట్టి నడిపిస్తుండడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. డిపోలో రెండు మాత్రమే ఎక్స్‌ప్రెస్ సర్వీసులు ఉండగా.. ఆరు సూపర్ లగ్జరీలు ఉన్నాయి. సూపర్ లగ్జరీలు ప్రతినిత్యం ఉట్నూర్, హైదరాబాద్‌ల మధ్య సేవలు అందిస్తున్నాయి.

డిపోపై తప్పని ఆర్థిక భారం

ఉట్నూర్ ఆర్టీసీ డిపోపై ఉన్నతాధికారులే ఆర్థిక భారం మోపుతున్నారు. ఉద్యోగ విరమణకు దగ్గరగా ఉన్న కండక్టర్‌లు, డ్రైవర్లు, మెకానికులు, డిపో మేనేజర్లను పంపించి వారు ఇక్కడే ఉద్యోగ విరమణ చేయడం వల్ల ఉట్నూర్ డిపో నుంచి ఒక్కొక్క ఉద్యోగికి రూ.20 లక్షల నుంచి రూ.45 లక్షల వరకు పీఎఫ్, గ్రాడ్యూటీ, సీసీఎస్‌లు చెల్లింపులు చేయడంతో డిపోపై ఆర్థిక భారం తడిసి మోపెడు అయ్యింది. ఉట్నూర్ డిపోలో ఇప్పటి వరకు 25 మంది డ్రైవర్లు, 20 మంది కండక్టర్లు, 20 మంది కంట్రోలర్లు, 30 మంది మెకానిక్, శ్రామిక్, సూపర్‌వైజర్‌లతో పాటు ఇద్దరు డీఎంలు తులసి రామ్, సత్యనారాయణలు ఇక్కడే ఉద్యోగ విరమణ పొందారు. ఇదే కాకుండా ఉట్నూర్ డిపోకు మంజూరైన కొత్త బస్సులు రవాణా శాఖలో రిజిస్ట్రేషన్ చేయించడానికి ఒక్కొక్క బస్సుకు రూ.7వేల వరకు చెల్లించాల్సి ఉంటుంది. డిపోకు మంజూరైన నాలుగు మినీ బస్సులు, రెండు డిలక్స్, రెండు సూపర్‌లగ్జరీ లు, ఒక ఎక్స్‌ప్రెస్ సర్వీసు ఇతర డిపోలకు కేటియంచడంతో రిజిస్ట్రేషన్‌ల భారం ఉట్నూర్ డిపో పైన పడిందని అధికారులు గుర్తించాల్సిన అవసరం ఉంది. రిజిస్ట్రేషన్లు ఇక్కడ సర్వీసులు అక్కడ అన్న చందంగా ఉన్నతాధికారులు నిర్ణయాలు ఉండవద్దని ప్రజలు అంటున్నారు.

గుంతలమయంగా డిపో ఆవరణ

ఉట్నూర్ ఆర్టీసీ డిపో ఆవరణ అంతా గుంతలమయంగా మారింది. డిపోలోని బస్సులను ప్రతీనిత్యం తిప్పడానికి ఆర్టీసీ ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారు. డిపో ఆవరణ అంతా సిమెంట్ రోడ్డుగా అభివృద్ధి చేస్తే బాగుంటుందని ఆర్టీసీ ఉద్యోగులు అభిప్రాయపడుతున్నారు. ఇదేకాకుండా దశాబ్దాల క్రితం నిర్మించిన ఉట్నూర్ బస్టాండు పైనుంచి వర్షాలకు నీళ్లు ఊరుస్తుండడంతో ప్రయాణికులు సైతం ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ ఉన్నతాధికారులు ఉట్నూర్ డిపోలోని సమస్యలను పరిష్కరించడంతో పాటు పాతబస్సులను తొలగించి కొత్త బస్సులను కేటాయించి ఏజెన్సీ గ్రామాల గిరిజనులకు ఆర్టీసీ రవాణా సౌకర్యాలు అందుబాటులోకి తేవాలని ప్రజలు కోరుతున్నారు.

మైనార్టీ కళాశాల విద్యార్థి మృతి

ఉట్నూర్, ఆగస్టు 31(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం పెద్దవాగులో ఈతకు వెళ్లిన మండల కేంద్రంలోని మైనార్టీ గురుకుల కళాశాల విద్యార్థి మహబూబ్(17) ఆదివారం మృతి చెందాడు. ప్రిన్సిపాల్ వనిత వివరాల ప్రకారం.. విద్యార్థి ఈనెల 16న ఉట్నూర్ కళాశాల నుంచి స్వస్థలమైన జైనూర్ మండలం పాట్నాపూర్‌కు వెళ్లాడు. అయితే, కళాశాలకు రాకపోవడంతో ఇటీవల వారి ఇంటికి వెళ్లి తండ్రి ఖదీర్‌కు విద్యార్థి మహబూబ్‌ను కళాశాలకు పంపాలని కోరామన్నారు. కాగా, విద్యార్థి సోదరి ఇంటికి వెళ్లాడని తండ్రి పేర్కొన్నట్లు ప్రిన్సిపాల్ వనిత వివరించారు. కళాశాల విద్యార్థి మహబూబ్ మృతి చెందడం బాధాకరమన్నారు. ఇది ఇలా ఉండగా ఈ కళాశాలలో 102 మంది విద్యార్థులు ఉండాల్సి ఉండగా.. గత పక్షం రోజులుగా విద్యార్థుల సంఖ్య తగ్గుతూ ఆదివారం 30కు చేరుకోవడం గమనార్హం. విద్యార్థుల సంఖ్య వరుసగా పండుగలు రావడంతో తగ్గుతూ వస్తుందని ప్రిన్సిపాల్ వనిత తెలిపారు.

గంజాయి సాగు చేస్తే చర్యలు తప్పవు

నేరడిగొండ ఆగస్టు 31(ఆంధ్రజ్యోతి): గంజాయి సాగు చేస్తే చర్యలు తప్పవని నేరడిగొండ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్‌పెక్టర్ సయ్యద్ ఇమ్రాన్ అన్నారు. ఆదివారం మండలంలోని గోవింద్‌పూర్ గ్రామంలో అక్రమంగా గంజాయి సాగు చేస్తున్న వ్యక్తులపై కేసు నమోదు చేశారు. ముందస్తు సమాచారం మేరకు నేరడిగొండ ఎస్సై సయ్యద్ ఇమ్రాన్ సిబ్బందితో కలిసి గోవింద్‌పూర్ గ్రామ శివారులోని విజేష్ రాథోడ్ అనే వ్యక్తి వ్యవసాయ క్షేత్రాన్ని తనిఖీ చేయగా విజేష్ రాథోడ్ (39) తన పత్తి పంట మధ్యలో 23 గంజాయి మొక్కలను అక్రమంగా సాగుచేయగా రాజు జాదవ్ వ్యవసాయ క్షేత్రాన్ని తనిఖీ చేయగా.. 57 గంజాయి మొక్కలు ఉన్నాయని, నిందితులు గతంలో కూడా సాధారణ పంటలు పండించినప్పటికీ, భారీ వర్షాల కారణంగా తగినంత దిగుబడి రాకపోవడంతో, సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో గంజాయి సాగుకు పాల్పడ్డారు. విజేష్ రాథోడ్ వ్యవసాయం క్షేత్రంలో సుమారు 23 మొక్కలు ఉన్నాయని, రాజు జాదవ్ వ్యవసాయ క్షేత్రాన్ని తనిఖీ చేయగా 57 గంజాయి మొక్కలు ఉన్నాయని, మొక్కలను పంచుల సమక్షంలో స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ తెలిపారు. వీటి విలువ సుమారుగా రూ.నాలుగు లక్షల వరకు ఉంటుందని, నిందితులను అదుపులోకి తీసుకుని, వారిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. చట్టవిరుద్ధమైన గంజాయి సాగు, రవాణా, అమ్మకాలపై చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు.

నకిలీ డిటర్జెంట్ తరలిస్తున్న వ్యక్తుల అరెస్ట్

ఆదిలాబాద్ టౌన్, ఆగస్టు 31(ఆంధ్రజ్యోతి): అమరావతి నుంచి నకిలీ ఘడి డిటర్జెంట్‌ను తీసుకువచ్చి మహారాష్ట్రలోని జీవితి ప్రాంతానికి చెందిన వ్యాపారులకు అమ్మే క్రమంలో దాదాపు 15 క్వింటాళ్ల డిటర్జెంట్‌ను స్వాధీనం చేసుకుని ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు డీఎస్పీ జీవన్‌రెడ్డి తెలిపారు. స్థానిక తాంసి బస్ స్టాండ్ ప్రాంతంలో టూ టౌన్ ఎస్సై విష్ణు ప్రకాష్ సిబ్బందితో కలిసి 60 బ్యాగుల నకిలీ డిటర్జెంట్‌ను పట్టుకున్నట్లు పేర్కొన్నారు. మహారాష్ట్రకు చెందిన శివాజీ ఎస్.జవాలే, రామ్‌రావు వస్కంటి ఇంగలే, పట్టణానికి చెందిన రూపేష్ అగర్వాల్‌ను అరెస్ట్ చేశామని, అమరావతికి చెందిన అప్సక్ సలత్ పరారీలో ఉన్నారన్నారు. నకిలీ వస్తువులను విక్రయిస్తే చర్యలు తప్పవని, ఏదైనా సమాచారం ఉంటే పోలీసులకు చేరవేయాలని సూచించారు. టూ టౌన్ సీఐ నాగరాజు, ఎస్సై విష్ణు ప్రకాశ్, సిబ్బంది పాల్గొన్నారు.

'ప్రభుత్వం ముందస్తు అరెస్టులు'

ఉట్నూర్, ఆగస్టు 31(ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఆశా వర్కర్ల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు ప్రభుత్వం ముందస్తు అరెస్టులకు పూనుకుంటుందని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆశన్న విమర్శించారు. ఆదివారం ఆశలతో పాటు ఆశ వర్కర్లను పోలీసులు ముందస్తు అరెస్టులకు పూనుకుని ఉట్నూర్ పోలీసు స్టేషన్‌కు తరలించారు. నాయకులను, ఆశాలను అరెస్టు చేసినంత మాత్రాన ఉద్యమాలు ఆగవని ఆయన అన్నారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కారం చేయాల్సిన ప్రభుత్వం ముందస్తు అరెస్టులు చేయడం సరికాదన్నారు. ఆశ కార్యకర్తల న్యాయమైన డిమాండ్లను పరిష్కారం చేయాలని కరోనా సందర్భంగా ఆశలు గ్రామాలలో తమ ప్రాణాలను లెక్క చేయకుండా సేవలందించారన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు దూట యమునా, యశోద, ఆశలత ముందస్తు అరెస్టు చేయడం జరిగింది.


లడ్డును దక్కించుకున్న దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

జేబీ సునందని అపార్ట్‌మెంట్‌లో వైభవంగా వినాయక నిమజ్జనోత్సవం

» వేలంలో రూ. 7,100 పలికిన లడ్డు


నర్సింగ్‌రావు దంపతులను సన్మానిస్తున్న వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు

నిర్మల్, ఆగస్టు31 (ఆంధ్రజ్యోతి): నిర్మల్ పట్టణంలోని ఆదర్శనగర్ కాలనీలో గల జేబీ సునందని అపార్ట్‌మెంట్‌లో వినాయక నిమజ్జనోత్సవం వేడుకలు అత్యంత వైభవంగా సాగింది. ఆదివారం రాత్రి నిర్వహించిన వినాయక నిమజ్జన వేడుకలను పురస్కరించుకొని ఐదు రోజుల పాటు పూజలు అందుకున్న వినాయకుడి లడ్డు ప్రసాదాన్ని వేలం పాట నిర్వహించారు. ఈ వేలంలో రూ.7,100లకు నీలగిరి లావణ్య అనంత విశ్వరావు దంపతులు దక్కించుకున్నారు. నిమజ్జన ఉత్సవాలకు సౌండ్ బాక్స్‌లను అందజేసిన సువర్ణ, నర్సింగ్‌రావు దంపతులను ఘనంగా సన్మానించారు. నిమజ్జనాన్ని పురస్కరించుకుని మండల ప్రాంగణంలో సమతా రవీందర్ రావు, వినీల భాస్కర్‌రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకలను వైభవంగా నిర్వహించిన ఉత్సవ కమిటీ సభ్యులు కోస్లీ వివేక్‌రావు, పి.శ్రీధర్ రావు, భాస్కర్ రెడ్డిలను పలువురు అభినందించారు.

గణేష్ నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

నిర్మల్‌రూరల్, ఆగస్టు31 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో గణేష్ నిమజ్జన మహోత్సవాన్ని శాంతియుతంగా జరగడానికి అవసరమైన ఏర్పాట్లను కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీహరిరావు ఆదివారం బంగాల్‌పేట్ చెరువు వద్ద పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిమజ్జనం సమయంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. చెరువు వద్ద సరైన లైటింగ్, వసతులు, పోలీసు భద్రత, రవాణా నియంత్రణ ఉండేలా చూడాలని తెలిపారు. ప్రజలు శాంతి, సౌహార్దం, ఉత్సాహంతో గణేష్ నిమజ్జనంలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో శ్రీహరిరావుతో పాటు జిల్లా మాజీ లైబ్రరీ చైర్మన్ ఎర్రవోతు రాజేందర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి, ఆత్మ చైర్మన్ కోండ్రు రామ్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

'బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ తీర్మానం చేయడం చారిత్రాత్మకం'

నిర్మల్ రూరల్, ఆగస్టు31 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రప్రభుత్వం బీసీలకు 42 రిజర్వేషన్ల అమలు కోసం 50 శాతం నిబంధన ఎత్తివేస్తూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఏకగ్రీవంగా తీర్మానం చేయడం చారిత్రాత్మకం అని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి ఎంబడి రాజేశ్వర్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన మాట్లాడారు. అన్ని అంశాలను పరిగణలోకి తీసుకొని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లు చేయడంపై హర్షం వ్యక్తం చేశారు.

'రాహుల్ గాంధీపై చర్యలు తీసుకోవాలి'


రాహుల్‌గాంధీపై ఖానాపూర్ పీఎస్‌లో ఫిర్యాదు చేస్తున్న బీజేపీ నాయకులు


సోన్‌లో రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

ఖానాపూర్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): ప్రధాని మోదీ, కేంద్ర ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీజేపీ ఖానాపూర్ మండలశాఖ డిమాండ్ చేసింది. ఈ మేరకు స్థానిక పోలీస్ స్టేషన్‌లో రాహుల్ గాంధీపై ఎస్సై రాహుల్ గైక్వాడ్‌కు ఫిర్యాదు చేశారు. ప్రధాని మోదీపై ఇష్టానుసారంగా వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని ఈ సందర్భంగా బీజేపీ నాయకులు హెచ్చరించారు. కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ అంకం మహేందర్, మండల అధ్యక్షులు పుప్పాల ఉపేందర్, పట్టణాధ్యక్షులు కీర్తి మనోజ్ కుమార్, జిల్లా నాయకులు నాయిని సంతోష్, మదిరె శ్రీనివాస్, తిరుమలగిరి, తదితరులు ఉన్నారు.

సోన్: ప్రధాని మోదీ మాతృమూర్తికి కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ మండల అధ్యక్షుడు మార గంగారెడ్డి బీజేపీ ఆధ్వర్యంలో మండలకేంద్రంలో ఆదివారం నిరసన కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మోర్చా జిల్లా అధ్యక్షుడు రాచకొండ సాగర్ మాట్లాడుతూ కాంగ్రెస్ యువరాజు ఇటలీ రాజు మనదేశ ప్రధాని మోదీ తల్లిని అసభ్యపదజాలంతో మాట్లాడిన రాహుల్ గాంధీ పైన క్రిమినల్ కేసు నమోదు చేయాలన్నారు. అనంతరం మన్ కీ బాత్ కార్యక్రమాన్ని బీజేపీ నాయకులు వీక్షించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ మోత్కపల్లి నరేష్, మండల ప్రధాన కార్యదర్శి మామిడాల సంతోష్, ఉపాధ్యక్షులు గణేష్, కార్యదర్శి మేకల మల్లేష్, నర్సయ్య, దాసరి శ్రీనివాస్, రాము, రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

ముథోల్ ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులకు సన్మానం

ముథోల్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): ముథోల్ మండల ప్రెస్‌క్లబ్‌కు నూతనంగా ఎన్నికైన అధ్యక్షులడు షఫీ ఉల్లా ఖాన్ (బాబా), ప్రధాన కార్యదర్శి పీసర శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షుడు కోలేకర్ పోతాజీ, సీనియర్ జర్నలిస్టు చంద్రమణిలను ఆదివారం మండల కేంద్రంలోని త్రినేత్రం గణేష్ మండల సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ గడ్డం సుభాష్, మాజీ వీడీసీ అధ్యక్షుడు గుంజలోల్ల నారాయణ, ఇడపోల్ల లక్ష్మన్న, పండరి, బి.భోజన్న, ముత్యాలోల్ల పోశెట్టి, మారుతి, కాంత్, పి.శ్రీనివాస్, బి.లవణ్, గడ్డం సురేష్, నవీన్, నర్సయ్య, కే. సాయి, పద్మాకర్, ప్రవీణ్, రాజు, నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

మన్‌కీ బాత్‌ను వీక్షించిన బీజేపీ నాయకులు


కార్యక్రమాన్ని వీక్షిస్తున్న నాయకులు

నిర్మల్ రూరల్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి) : ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని ఆదివారం బూత్ నెంబర్ 210లో వీక్షించినట్లు బీజేపీ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రావుల రాంనాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మేడిసెమ్మెరాజు, టౌన్ అధ్యక్షుడు సుంకరి సాయి, ప్రధాన కార్యదర్శి గిల్లీ విజయ్, గంగాధర్, వైస్ ప్రెసిడెంట్ ముప్పిడి రాకేష్, మంచిర్యాల అజయ్, జాప ప్రసాద్, ప్రమోద్, కార్యదర్శి గుండోజు గవాస్కర్, సంపత్, దివాకర్, రాము పాల్గొన్నారు.

కడెం: కడెం మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు కాశవేణి శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని బీజేపీ మండల కార్యకర్తలతో కలిసి వీక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పూన శ్రీరాం, ఎం. కృష్ణ, ఎస్. ప్రవీణ్, బీజేపీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

'ఎల్టా సహకారంతో ఇంగ్లీష్ భాషపై మరింత పట్టు సాధించాలి'


కడార్ల రవీంద్రను సన్మానిస్తున్న దృశ్యం

దిలావర్‌పూర్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): రోజురోజుకు ఇంగ్లీష్ భాషకు ప్రాధాన్యత పెరిగిపోతున్న నేపథ్యంలో ఎల్టా సహకారంతో ఆ భాషపై మరింతగా పట్టు సాధించాలని డీఈవో రామారావు పేర్కొన్నారు. ఆదివారం సిర్గాపూర్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఎల్టా జిల్లా అధ్యక్షులు కడార్ల రవీంద్ర పదవీ విరమణ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ ఎల్టా అధ్యక్షుడిగా కడార్ల రవీంద్ర ఇంగ్లీష్ భాషను జిల్లాలో ఎంతో అభివృద్ధి చేశారన్నారు. ఇంగ్లీష్ భాషపై విద్యార్థుల్లో పట్టు పెంచేందుకు రవీంద్ర చేసిన కృషి అభినందనీయమన్నారు. సులభంగా ఇంగ్లీష్‌బోధనపై ఆయన అనేక రకాల ప్రయోగాలు చేశారని వివరించారు. ఆయన కృషి కారణంగా జిల్లాలో ఇంగ్లీష్ భాషపై విద్యార్థులు పట్టుపెంచుకోవడం గర్వకారణం అన్నారు. ముఖ్యంగా పదవ తరగతి విద్యార్థుల కోసం ఎల్టా రూ పొందించిన పుస్తకాలు ఉత్తీర్ణత శాతం పెంచేందుకు దోహదపడుతున్నాయని అన్నారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నరేంద్రబాబు, రమణారావు, ఎస్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు గజేందర్, జిల్లాఅధ్యక్ష, ప్రధానకార్యదర్శులు భూమన్నయాదవ్, లక్ష్మణ్, యూటీఎఫ్ టీఎస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రవికాంత్, మురళి మనోహర్‌రెడ్డి, టీఎస్ యూటీఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శు లు శంకర్, అశోక్ ఉన్నారు.


సూర్యాపూర్‌లో జయంతిలో వేడుకలో గ్రామస్థులు

'అన్నాభాహుసాఠేకు భారతరత్న ఇవ్వాలి'

భైంసా, ఆగస్టు31(ఆంధ్రజ్యోతి): సాహిత్య సమ్రాట్ అన్నాభాహుసాఠేకు భారతరత్న ఇవ్వాలని భైంసా మాజీ ఎంపీపీ అబ్దుల్ రజాక్, మాజీ కోఆప్షన్ సభ్యుడు సిందే గజానంద్,ఎంఆర్‌పీఎస్ జిల్లా ప్రతినిధి గోనేకర్ శంకర్‌లు డిమాండ్‌చేశారు. ఆదివారం భైంసా మండలంలోని లింగా గ్రామంలో జరిగిన అన్నాభాహుసాఠేకు జయంతి వేడుకల కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అన్నివిధాలుగా అమోదయోగ్యుడైన, అర్హత కలిగిన అన్నాభాహుసాఠేకు అత్యున్నత పురస్కారం ఇవ్వాలని కోరారు. జయంతి వేడుకలను పురస్కరించుకొని అన్నాభావు సాఠే చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో లింగా గ్రామ మాజీ సర్పంచు దుప్పే గణేష్, వివిధ గ్రామాలకు చెందిన అన్నాభాహుసాఠే సంఘం ప్రతినిధులు, ఎంఆర్‌పీఎస్ శ్రేణులు పాల్గొన్నాయి.

కుంటాల: మండలంలోని సూర్యాపూర్ గ్రామంలో ఆదివారం అన్నాభాహుసాఠేకు జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బక్కి సునీత భోజన్న, మాజీ ఎంపీటీసీ పోశెట్టి, ఉప సర్పంచ్ రాజన్న, వీడీసీ అధ్యక్షులు శివాజీ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాయికిరణ్, తదితరులు పాల్గొని అన్నబావు సాఠే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

కుభీర్: మండలంలోని పార్డి(బి) గ్రామంలో ఆదివారం అన్నాభాహుసాఠేకు జయంతి ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ మాదిగ సంఘం నాయకుల సమక్షంలో అన్నబాహుసాఠే విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులున్నారు.

మురికి కాలువలో పడి యువకుడి మృతి

» ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన


మృతుడు సంతోష్ (ఫైల్)

భైంసా, ఆగస్టు31 (ఆంధ్రజ్యోతి): భైంసాలోని విశ్రాంతి భవనం ఎదుట గల మురికి కాలువలో ఓ యువకుడు పడి మృతిచెందిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసినట్టు భైంసా టౌన్ ఎస్ఐ నాగభూషణం ఆదివారం తెలిపారు. ఎస్ఐ తెలిపిన కథనం ప్రకారం.. లోకేశ్వరంలోని పుస్పూర్ గ్రామానికి చెందిన ఒరగంటి సంతోష్ (26) గురువారం స్వగ్రామం నుం చి భైంసాకు వచ్చాడు. అదేరోజు సాయంత్రం వేళలో స్థానిక విశ్రాంతి భవనం ఎదుట గల మురికి కాలువ సమీపంలో మద్యం మత్తుతో తిరిగాడు. పుస్పూర్ గ్రామానికి చెందిన పలువురు ఆటో ప్రయాణీకులు, డ్రైవర్లు మద్యం మత్తుతోనున్న ఒరగంటి సంతోష్‌ను ఇంటికి వెళ్దామని పిలువగా వెళ్లడానికి నిరాకరించారు. కొద్దిసేపటి తర్వాత సదరు యువకుడు ప్రమాదవశాత్తు అక్కడి మురికి కాలువలో పడి మృతిచెందాడు. ఆ రోజు భారీ వర్షాల కారణంగా మురికి కాలువలన్నీ ఉధృతితో ప్రవహరించడంతో కాల్వలో చిక్కుకుని మృతిచెందినట్లుగా అనుమానిస్తున్నారు. ఆదివారం కాల్వలో కుళ్లిపోయిన స్థితిలోనున్న మృతదేహాన్ని గుర్తించి పట్టణ పోలీసులు మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది సహాయంతో మృతదేహన్ని బయటకి తీయించారు. అక్కడి ఆటోలోని పుస్పూర్ గ్రామస్థులు మృతదేహన్ని ఒరగంటి సంతోష్‌గా గుర్తించారు. కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. అనంతరం కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు టౌన్ ఎస్ఐ నాగభూషణం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.



సంచార జాతుల విముక్తి దినోత్సవంలో పాల్గొని పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న లక్ష్మణ్

కనుమరుగవుతున్న సంచార జాతుల కళలు

» ప్రధాని మోదీ ఆదేశాలతో విముక్తి దినోత్సవం: కె.లక్ష్మణ్

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): సంచార జాతుల విన్యాసాలు, హరి కథలు, బుర్ర కథలు వంటి సంప్రదాయ కళలు అంతరించిపోవడం దురదృష్టకరమని బీజేపీ రాజ్యసభ సభ్యుడు, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నారు. ఆదివారం ఉస్మానియా యూనివర్సిటీ దూర విద్య కేంద్రంలో నిర్వహించిన సంచార జాతుల విముక్తి దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడారు. ప్రధాన మోదీ సంచార జాతుల విముక్తి దినోత్సవ ప్రాముఖ్యతను గుర్తించి, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అధికారికంగా ఈ వేడుకను జరపాలని ఆదేశించారని తెలిపారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్, ఢిల్లీ, హరియాణా, మధ్యప్రదేశ్, మహారాష్ట్రలో ఈ కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. తాను 1999లో మొదటిసారి శాసన సభ్యుడిగా ఎన్నికైనప్పుడు అసెంబ్లీలో సంచార జాతుల సమస్యలను ప్రస్తావించానని గుర్తు చేశారు. ఆ తర్వాతే అప్పటి సీఎం చంద్రబాబు నాయుడు సంఘాలతో మాట్లాడి కులాల పేర్లను అధికారికంగా మార్చారని పేర్కొన్నారు. ఇటీవల తెలంగాణలో కాంగ్రెస్ చేసిన కుల గణన ఓటు బ్యాంకు దృష్టితో జరిగిందని, అందులో బీసీలకు, అణగారిన వర్గాలకు న్యాయం జరగలేదన్నారు. కులాల వారీ లెక్కలు అధికారికంగా రావాలంటే కేంద్ర హోంశాఖ ఆధ్వర్యంలో జరిగే గణన ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. సంచార జాతుల్లో కులాల లెక్కలు అధికారికంగా తేలితే బడ్జెట్ కేటాయింపులు, అభివృద్ధి ప్రణాళికలను స్పష్టంగా అమలు చేయవచ్చని లక్ష్మణ్ అన్నారు.

వివరణ ఇచ్చేందుకు 10 రోజుల గడువు ఇవ్వండి

» స్పీకర్‌ను కలిసి కోరిన కడియం, అరికెపూడి, దానం

హైదరాబాద్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): బీఆర్‌ఎస్ పార్టీ ఫిర్యాదు మేరకు జారీ చేసిన నోటీసులపై విచారణకు హాజరై వివరణ ఇచ్చేందుకు తమకు పది రోజుల గడువు ఇవ్వాలంటూ స్పీకర్ ప్రసాద్‌కుమార్‌ను ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, అరికెపూడి గాంధీ, దానం నాగేందర్ కోరారు. అసెంబ్లీలోని స్పీకర్ కార్యాలయంలో ఆదివారం ఆయన్ను కలిసిన ముగ్గురు ఎమ్మెల్యేలు ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. మిగిలిన ఎమ్మెల్యేలూ స్పీకర్‌ను కలిసి గడువు కోరనున్నట్లు తెలుస్తోంది. అనంతరం అసెంబ్లీ లాబీల్లో కడియం, అరికెపూడి గాంధీ మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడుతూ.. తాము వివరణ ఇచ్చేందుకు స్పీకర్‌ను పది రోజులు గడువు ఇవ్వాలని కోరినట్లు వెల్లడించారు. కాగా.. బీఆర్‌ఎస్ టికెట్‌పై గెలిచి కాంగ్రెస్‌లోకి మారిన పది మంది ఎమ్మెల్యేలపైన అనర్హత వేటు వేయాలంటూ గతంలోనే స్పీకర్‌కు ఫిర్యాదు ఇచ్చిన బీఆర్ఎస్.. ఈ అంశంపైన సుప్రీం కోర్టునూ ఆశ్రయించగా.. మూడు నెలల్లోగా స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సూచించింది. ఇందులో భాగంగానే పది మంది ఎమ్మెల్యేలకూ స్పీకర్ కార్యాలయం నోటీసులు జారీ చేసింది.

ఆర్‌ఎఫ్‌సీఎల్ లో లీకేజీలకు ఎవరిది బాధ్యత..?

» రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్

హైదరాబాద్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): రామగుండం ఎరువుల కర్మాగారం(ఆర్ఎఫ్‌సీఎల్)లో అమ్మోనియా పైప్‌లైన్ వరుస లీకేజీలకు బాధ్యత ఎవరిదని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ప్రశ్నించారు. రామగుండంలో ఎరువుల కర్మాగారం నిర్మిస్తే రాష్ట్ర రైతాంగానికి యూరియా సకాలంలో అందుతుందని యూపీఏ ప్రభుత్వం ప్లాంట్ నిర్మాణానికి అనుమతినిచ్చిందని తెలిపారు. ప్లాంటు అవసరాలకు మిషన్ భగీరథ నీరు ఇస్తున్నామని, ఉత్పత్తిలో 50శాతం యూరియాను తెలంగాణకు కేటాయించాల్సిందేనని డిమాండ్ చేశారు. ఆర్‌ఎఫ్‌సీఎల్ నుంచే ఈ సీజన్లో రాష్ట్రానికి రావాల్సిన 1.2లక్షల టన్నుల యూరియాను తగ్గించారన్నారు. ప్లాంట్‌లో నిర్మాణలోపాలు, అధికారుల నిర్లక్ష్యంపై సీబీఐతో విచారణ జరిపించాలని కేంద్రానికి లేఖ రాస్తానన్నారు.

కేటీఆర్.. ఓ మానసిక రోగి

ఉపరాష్ట్రపతి ఎన్నికకు యూరియాకు ఏం సంబంధం?.. ఎన్డీఏ అభ్యర్థికే ఓటేస్తామని చెప్పొచ్చుగా?

» నాపై 181 కేసులు బనాయించారు
» ఇల్లు కూల్చేశారు..నన్ను కిడ్నాప్ చేశారు
» చంద్రబాబుతో సంప్రదింపులు అబద్ధం
» 2029లో రాహుల్ గాంధీనే ప్రధాని
» 'ఇండియా టుడే' ఇంటర్వ్యూలో రేవంత్



న్యూఢిల్లీ, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఒక మానసిక రోగి అని, యూరియా ఇస్తేనే ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో మద్దతు ఇస్తామనడం పిచ్చికి పరాకాష్ట అని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. అనవసరంగా ఇలాంటి నాటకాలు ఎందుకని, ఎన్డీఏ అభ్యర్థికి మద్దతిస్తామని కేటీఆర్ చెప్పవచ్చు కదాని పేర్కొన్నారు. యూరియా ఇచ్చేది కేంద్రమని, అలాంటప్పుడు యూరియా ఇస్తేనే ఇండి కూటమి అభ్యర్థికి మద్దతు ఇస్తామని ఎలా అంటున్నారని నిలదీశారు. గత ప్రభుత్వ హయాంలో తనపై అక్రమంగా 181 కేసులు బనాయించారని, ఆ కేసులే తనకు మెడల్స్ అని చెప్పారు. తెలుగు రాష్ట్రాలతోపాటు తమిళనాడు, కర్ణాటక, గుజరాత్.. ఇలా అనేక రాష్ట్రాల్లో తెలుగు మాట్లాడే ఎంపీలు ఉన్నారని, వారంతా కలసి సుదర్శన్‌రెడ్డిని ఉప రాష్ట్రపతిగా గెలిపించాలని పిలుపునిచ్చారు. ఇటీవల సీఎం రేవంత్‌ను ఇండియా టుడే ప్రత్యేకంగా ఇంటర్వ్యూ చేసింది. అందులో రేవంత్ ఆసక్తికర అంశాలను వెల్లడించారు.

బీఆర్ఎస్ పతనావస్థకు చేరింది..

గత పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అవయవ దానం చేసి బీజేపీని 8 సీట్లలో గెలిపించిందని రేవంత్ చెప్పారు. బీఆర్ఎస్ పుట్టినప్పటి నుంచి ఒక్క పార్లమెంట్ సీటైనా గెలిచిందని, ఇప్పుడు ఘోరంగా పతనావస్థకు చేరిందన్నారు. కేసీఆర్, హరీశ్‌రావు ప్రాతినిధ్యం వహిస్తున్న మెదక్‌లోనూ బీజేపీనే గెలిచిందన్నారు.

కేసులతో ఖతం చేయాలని చూశారు..

ప్రజల కోసం ప్రశ్నించిన ప్రతిసారి తనపై కేసులు పెట్టారని, అలా కేసులు పెట్టిన ప్రతిసారీ తనకు ప్రజల్లో మద్దతు పెరిగిందని రేవంత్ చెప్పారు. "నాపై 181 అక్రమ కేసులు పెట్టారు. ఎప్పటికైనా తన ప్రత్యర్థిని నేనేనని కేసీఆర్‌కు తెలుసు. అందుకే నన్ను హింసించేందుకు అన్ని ప్రయత్నాలు చేశారు. నాపై క్రిమినల్ కేసులు పెట్టి ఖతం చేయాలని చూశారు. ఎన్నికల సమయంలో నా ఇల్లు కూల్చేశారు. నన్ను కిడ్నాప్ చేశారు. మూడు నెలలకే ఎంపీగా గెలిచి ఢిల్లీకి వచ్చా. ఈ రోజు సీఎం అయ్యా" అని తెలిపారు.

రాజకీయ లబ్ధి కోసమే ఆ బిల్లు..

ఏదైనా కేసులో అరెస్టయి 30 రోజులకుపైగా జైలులో ఉన్న సీఎంలు, మంత్రులను పదవి నుంచి తప్పించే బిల్లును రేవంత్‌రెడ్డి తప్పుబట్టారు. రాజకీయంగా లబ్ధి పొందేందుకే దానిని తీసుకువచ్చారని ఆరోపించారు. "ప్రస్తుతం విపక్ష సీఎంలను టార్గెట్ చేసి కేసులు పెట్టడం చూస్తున్నాం. చిన్న అంశాల్లోనూ 30 రోజులు జైల్లో పెట్టొచ్చు. ఇదేమీ అంత పెద్ద విషయం కాదు. కొత్త బిల్లు చట్టంగా మారాక ఢిల్లీ ఆదేశాలను అమలు చేయకపోతే.. రాష్ట్రాల సీఎంలు ఎవరైనా పదవి వదులుకోవాల్సి వస్తుంది. ఈ అంశంపై యోగి ఆదిత్యనాథ్ సహా బీజేపీ సీఎంలే ఆందోళన చెందుతుంటే.. మిగతా సీఎంల పరిస్థితి ఏమిటి?" అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. అలాగని తానేమీ భయపడటం లేదని, తానెలాంటి తప్పూ చేయలేదని చెప్పారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ భావజాలానికి మద్దతివ్వకపోతే ఖతం చేయడమే వాళ్లకు తెలుసని ఆరోపించారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డిపై అమిత్‌షా వ్యాఖ్యలు అత్యంత దారుణమని మండిపడ్డారు.

చంద్రబాబుతో సంప్రదింపులు అవాస్తవం

2024లో కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వ ఏర్పాటు సమయంలో చంద్రబాబుతో తాను సంప్రదింపులు జరిపాననేది అవాస్తవ ప్రచారమని రేవంత్ స్పష్టం చేశారు. తానెప్పుడూ అటువంటి ప్రయత్నం చేయలేదన్నారు. అలాంటి రాజకీయాలను రాహుల్ గాంధీ విశ్వసించరని.. ఆయన అలా అనుకుంటే ఎప్పుడో ప్రధాని అయ్యేవారని చెప్పారు. చంద్రబాబు సీనియర్ రాజకీయవేత్త అని, రాజకీయ ఎత్తుగడల్లో ఆయనకు మించిన వారెవరూ లేరని పేర్కొన్నారు. చంద్రబాబును తాను గౌరవిస్తానని, కానీ తనకు పార్టీ, తెలంగాణ ప్రయోజనాలే ముఖ్యమని చెప్పారు. తన రాజకీయ అంచనాలు ఎప్పుడూ తప్పలేదని.. 2029లో రాహుల్ గాంధీనే ప్రధాని అని, కావాలంటే రాసిపెట్టుకోవాలని రేవంత్‌రెడ్డి చెప్పారు. ప్రధాని మోదీకి 2029 ఎక్స్‌పైరీ తేదీ అన్నారు. తాను బీజేపీలో పనిచేయలేదని, ఏబీవీపీలో పనిచేశానని.. బీజేపీ రాజకీయ పార్టీ అని, ఏబీవీపీ విద్యార్థి సంఘమని వివరించారు. తాను ఇప్పుడు కాంగ్రెస్ యూనివర్సిటీలో ఉన్నానని చెప్పారు.

ముందు ప్రేమించా.. సినిమా స్టైల్లో పెళ్లి జరిగింది..

తన ప్రేమ, వివాహంపై రేవంత్ ఆసక్తికర విషయాలు తెలిపారు. "నాది పెద్దలు చేసిన ప్రేమ వివాహం. ముందు నేను ప్రేమించాను. తర్వాత అది అరేంజ్ మ్యారేజ్‌గా మారింది. నా భార్య గీత ఢిల్లీలోని లేడీ శ్రీరాం కాలేజీలో చదువుకుంది. నేను తెలంగాణలో ప్రభుత్వ బడిలో చదువుకున్నాను. మా పరిచయం ఊహించని విధంగా జరిగింది. విజయవాడలో వాజ్‌పేయి సభ జరిగింది. కొందరితో కలసి నేను హైదరాబాద్ నుంచి విజయవాడ వెళ్లాను. తిరిగి వచ్చే క్రమంలో గీత కుటుంబంతో కలిసి నాగార్జున సాగర్‌లో ఆగాం. అక్కడ గీతతో పరిచయం జరిగింది. అది ప్రేమగా మారింది. చివరికి సినిమా స్టైల్‌లో మా పెళ్లి జరిగింది. టైం దొరికితే మనవడితో ఎంజాయ్ చేస్తా" అని చెప్పారు.

ఒక్కసారి కూడా సిగరెట్ తాగలే..

జీవితంలో ఇప్పటివరకు ఒక్కసారి కూడా తాను సిగరెట్ తాగలేదని, అది తన విల్ పవర్ అని రేవంత్ చెప్పారు. తాను టీ కూడా తాగేవాడిని కాదని.. విద్యార్థి ఉద్యమాల్లోకి వచ్చిన తర్వాత హైదరాబాద్‌లో అలవాటైందని తెలిపారు. తాను ఫుట్‌బాల్ ఆటగాడినని, రాహుల్ గాంధీ దగ్గర సమయం దొరికినప్పుడల్లా.. ఫిట్‌నెస్‌పై సలహాలు, సూచనలు తీసుకుంటానని చెప్పారు.

ఓటుహక్కును కొల్లగొడుతున్న మోదీ

18 ఏళ్లకు ఓటుహక్కు కల్పించిన రాజీవ్‌గాంధీ.. దానిని కాపాడుకునేందుకు కలిసికట్టుగా పోరాడదాం

» 2029 రాహుల్ ప్రధాని అయ్యే సంవత్సరంగా చాటుదాం
» 21 ఏళ్లకు ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం కల్పించాలి : రేవంత్‌రెడ్డి
» కేరళలో పొంథువల్ మెరిట్ అవార్డుల ప్రదానోత్సవానికి హాజరు

హైదరాబాద్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ దేశంలో 18ఏళ్లు నిండిన ప్రతి పౌరుడికీ ఓటుహక్కు కల్పించారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రధాని మోదీ మాత్రం పౌరుల నుంచి ఓటుహక్కును కొల్లగొడుతున్నారని ఆరోపించారు. ప్రతి భారతీయుడి ఓటుహక్కును కాపాడి రాజ్యాంగాన్ని పరిరక్షించుకునేందుకు అందరం కలిసికట్టుగా పోరాడదామని పిలుపునిచ్చారు. 18ఏళ్లకు ఓటుహక్కు కల్పించిన వారికి, ఓటు హక్కును కొల్లగొట్టిన వారికి మధ్యే 2029 ఎన్నికలు జరగబోతున్నాయని తెలిపారు. 2029ని రాహుల్‌గాంధీని ప్రధానిని చేసే సంవత్సరంగా చాటుదామన్నారు. ఆదివారం కేరళలోని అలప్పుళలో ఏఐసీసీ ప్రధానకార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఆధ్వర్యంలో జరిగిన పొంథువల్ (ఎంపీ) మెరిట్ అవార్డుల కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీ వేణుగోపాల్ ప్రారంభించిన ఈ అవార్డులు పది, పన్నెండు తరగతుల్లోని విద్యార్థుల్లో అత్యుత్తమ ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహించడానికి ఎంతగానో దోహదపడుతున్నాయని తెలిపారు. తెలంగాణలో విద్యాభివృద్ధికి పెద్దఎత్తున కృషి చేస్తున్నామని, పేదలకు నాణ్యమైన విద్యనందించాలని సంకల్పించామని తెలిపారు. 55 రోజుల్లో 11,055 ఉపాధ్యాయ ఉద్యోగాలను భర్తీ చేశామన్నారు. రాష్ట్రంలో యంగ్‌ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మించబోతున్నామని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే వయసును 21ఏళ్లకు తగ్గిస్తూ రాజ్యాంగాన్ని సవరించుకోవాలన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం పనిచేస్తున్న కాంగ్రెస్ కేవలం యువత శక్తిని నమ్ముకుని పోరాటం సాగిస్తోందన్నారు.



విద్యార్థినికి పొంథువల్ మెరిట్ అవార్డు అందజేస్తున్న కేసీ వేణుగోపాల్, సీఎం రేవంత్

ఆగస్టులో రికార్డు వానలు

» సాధారణం కంటే 75% అధిక వర్షపాతం

హైదరాబాద్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఆగస్టులో సాధారణం కంటే 75శాతం అధిక వర్షపాతం నమోదైంది. ఆగస్టులో సాధారణ వర్షపాతం 21.5సెం.మీ పడాల్సి ఉండగా.. 37.85 సెం.మీ కురిసింది. అంటే రోజుకు సగటున 1.2 సెం.మీ. వాన పడింది. గత ఏడాదితో సగటు పోల్చితే ఈసారి 80శాతం అధిక వర్షపాతం నమోదైంది. కాగా, ఈ ఏడాది జూన్ నుంచి ఆగస్టు వరకు సాధారణ వర్షపాతం 57.3సెం.మీ నమోదు కావాలి. అయితే ఇప్పటి వరకు 72 సెం.మీ వర్షం కురిసింది. అంటే 26శాతం అధిక వర్షపాతం నమోదైంది. ఇక రాష్ట్రవ్యాప్తంగా 621 మండలాలుండగా.. 136 చోట్ల అత్యధిక (60% ఎక్కువగా), 238 చోట్ల అధిక (20-59శాతం మధ్య), 221 మండలాల్లో సాధారణ వర్షపాతం, మరో 26 మండలాల్లో 20-60శాతం లోటు వర్షపాతం నమోదైంది. కామారెడ్డి జిల్లాలో అత్యధికంగా 104 సెం.మీ పడింది. కాగా, రాష్ట్రంలో నేడు, రేపు భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం జిల్లాల్లో అక్కడక్కడ భారీవర్షాలు కురుస్తాయని పేర్కొంది.

ఆర్థిక అభివృద్ధికి మహిళా సంఘాల ఏర్పాటుకు చర్యలు



బోథ్ మండల మహిళా సమాఖ్య కార్యాలయం

బోథ్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం నూతనంగా మరిన్ని మహిళా సంఘాల గ్రూపులను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ప్రస్తుతం బోథ్, సోనాల మండలాలలో కలిపి 960 వరకు మహిళా సంఘాలు ఉన్నాయి. మహిళా సంఘాల సభ్యులు పొదుపుతో పాటు వివిధ రకాల రుణాలు పొంది ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారు.

● **గ్రూపుల ఏర్పాటుకు గుర్తింపు**

నూతనంగా మహిళా గ్రూపుల ఏర్పాటుకు వెలుగు సిబ్బంది ఇప్పటికే సర్వేలు నిర్వహించారు. గుర్తించిన సభ్యులను గ్రూపుగా ఏర్పాటు చేసి వారికి పొదుపు సంఘాలుగా అభివృద్ధి చేయాలని ఆలోచనలో ఉన్నారు. అందులో భాగంగానే గ్రూపులను ఏర్పాటు చేసిన తర్వాత ఆరు నెలలకు బ్యాంకుల ద్వారా రుణాలను ఇప్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది. ప్రస్తుతం 15 ఏళ్ల నుంచి 18 ఏళ్ల లోపు ఉన్న కిశోర బాలికలను గుర్తించారు. అయితే మరల పెళ్లి క్లస్టర్ పరిధిలో 45 ధన్నూర్ పరిధిలో 20 పొచ్చెర ప్లస్ వజ్జర్ క్లస్టర్ పరిధిలో 30 మందిని గుర్తించారు. ఇందులో 60ఏళ్లు దాటిన వృద్ధులతో పాటు వికలాంగులు నూతనంగా గ్రామంలో అడుగుపెట్టిన యువతులు అందరిని కలిపి మహిళా సంఘాల ఏర్పాటు చేయనున్నారు. అయితే సంఘాల్లో ఉన్న వారందరికీ ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని వర్తింపజేస్తున్నారు. 60 ఏళ్లు దాటిన వృద్ధులకు మాత్రం ఇన్సూరెన్స్ సౌకర్యం ఉండదన్నారు.

● **ఆర్థిక అభివృద్ధి పై దృష్టి**

వివిధ గ్రూపుల్లో చేరిన మహిళా సంఘాల పైన అధికారుల దృష్టి సారించనున్నారు. గ్రూపులో చేరిన మహిళలకు ఆర్థికపరమైన అభివృద్ధిపైన అవగాహన కలిగించనున్నారు. అంతేగాక స్వయం కృషితో ఎదిగే విధంగా బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించడం జరుగుతుందని వెలుగు సిబ్బంది పేర్కొంటున్నారు. ఏది ఏమైనా ఈ సంఘాలతో మరింతమందికి ఉపాధి లభిస్తుంది

మోడు వారినా.. ఆకాశం తాకాలనే ఆశ!

ఒకప్పుడు వాన.. ఎండ.. గాలి వంటి ప్రకృతి శక్తులకు ఎదురు నిలిచి, పచ్చని ఆకులతో కళకళలాడాయి. పక్షులకు గూడై బాటసారులకు నీడై ఉండేవి. కాలం గడిచే కొద్ది ఆ వృక్షాల ఆకులు రాలిపోయాయి. కొమ్మలు వాడిపోయాయి. నేడు ఆ వృక్షాలపై మిగిలింది. కేవలం నిస్సారమైన బోసిగా ఉన్న కొమ్మలు మాత్రమే. కానీ వాటి హృదయాల్లో మాత్రం ఆకాశాన్ని తాకాలనే ఆశ సజీవంగా ఉన్నట్లు అగుపిస్తున్నాయి. ఒకటి మాడేగాం రోడ్డు పక్కన ఉండగా మరో వృక్షం దిలావర్‌పూర్ మండల కేంద్రం ప్రధాన రోడ్డు పక్కన ఉన్నాయి. మోడువారినా అందంగా కనిపిస్తున్న ఈ వృక్షాలు ప్రయాణికులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ● (దిలావర్‌పూర్, ఆంధ్రజ్యోతి)



ప్రయాణికులను ఆకర్షిస్తున్న మోడువారిన వృక్షాలు

బోథ్ బస్టాండ్ పక్కన మురుగు నీటి గుంత

బోథ్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): బోథ్ మండల కేంద్రం బస్టాండ్ సమీపంలో ఉన్న స్థూపం వద్ద మురుగు నీటి గుంత అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తుంది. నూతనంగా నిర్మించుకున్న ఇంటి నుంచి బయటకు వస్తున్న మురుగునీరు కాలువలేక గుంతలోనే నిల్వ ఉంటుందని అయితే నిలువ ఉన్న నీటిలో దోమలు వ్యాప్తి చెందడంతో పాటు నీరంతా రోడ్డుపైకి వస్తుందని పలువురు వాపోతున్నారు. వర్షం వస్తే మురికి నీరంతా రోడ్డుపైకి వస్తుందని ద్విచక్ర వాహనాదారులు, పాదాచారులు మురికి నీటి నుంచి వెళ్లాల్సి వస్తున్నదని పేర్కొంటున్నారు. అధికారులు ఈ విషయమై తగు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.



మురుగు నీటి కాలువలేక రోడ్డుపక్కనే ఉన్న నీటి నిల్వ

మత సామరస్యానికి ప్రతీక

» వినాయక ఉత్సవాల్లో ముస్లింల ఆత్మీయ భాగస్వామ్యం

నర్సాపూర్(జి), ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి) : మానవ సేవ కంటే గొప్ప మతం లేదని, అందరి మేలు కోరడమే మహత్తరమైన కర్తవ్యమని మరోసారి రుజువు చేస్తూ, నర్సాపూర్‌కు చెందిన ముస్లింలు మత సామరస్యానికి అద్భుతమైన ప్రతీకగా నిలిచారు. వినాయక చవితి పండుగ సందర్భంగా మహారాష్ట్రలోని ఉమ్రి గ్రామానికి వెళ్తున్న వీరికి దారిలో స్థానిక గ్రామస్థుల నుంచి లభించిన ఆప్యాయత, గౌరవం ఇప్పుడు అందరి ప్రశంసలు అందుకుంటోంది. వివరాల్లోకి వెళ్తే... నర్సాపూర్‌కు చెందిన అజీమ్, మజారుద్దీన్, మహమ్మద్ జాబీర్, రైస్ ఖాన్, జమీల్ షా, జిషాన్, సాజిద్ ఖాన్, బాబు, తదితరులు తమ ప్రయాణంలో భాగంగా ఒక వినాయకుడి విగ్రహం వద్దకు చేరుకున్నారు. అక్కడ స్థానిక గ్రామస్థులు, యువకులు వినాయక ఉత్సవాల కోసం విరాళాలు సేకరిస్తున్నారు. మానవత్వం ముందు మతాలు, కులాలు చిన్నవని చాటి చెబుతూ ఆ గ్రామస్థులు ముస్లింలను స్నేహపూర్వకంగా ఆపి, ప్రేమతో అల్పాహారం అందించారు. ఆతిథ్యం స్వీకరించిన ముస్లింలు కూడా వారి మానవత్వాన్ని చూసి ముగ్ధులయ్యా రు. మత సామరస్యాన్ని చాటి చెబుతూ వారు కూడా వినాయక పండుగకు తమవంతుగా విరాళం సమర్పించారు. దీనితో సంతోషించిన భజన మండలి సభ్యులు కృతజ్ఞత భావంతో ముస్లింలను శాలువాలు, సంప్రదాయ టోపీలతో సత్కరించారు. ఆ టోపీలను ధరించి, కండువాలు కప్పుకున్న ముస్లింలు కుల మతాలకు అతీతంగా ప్రశాంత వాతావరణంలో పండుగ జరుపుకోవాలని అందరికీ పిలుపునిచ్చారు. ఈ అపూర్వ ఘట్టం సోషల్ మీడియా లో పోస్ట్ చేయడంతో ఈ స్ఫూర్తిదాయకమైన కథ వైరల్‌గా మారింది. నర్సాపూర్ సోదరులు తమ చర్యల ద్వారా 'అందరి మేలు కోరి పని చేయడమే మహత్తరమైన కర్తవ్యం' అనే సందేశాన్ని నిరూపించారు. ఈ సంఘటన సమాజంలో సామరస్యం, సోదర భావం పెంపొందించడానికి ఒక గొప్ప ఉదాహరణగా నిలుస్తుంది.



మహారాష్ట్రలోని ఉమ్రి గ్రామ రహదారి వద్ద ఏర్పాటు చేసిన గణేష్ మండలి భజన భక్తులు కండువాలు వేసి ఆహ్వానిస్తున్న దృశ్యం

వినాయకుని లడ్డూలపై కోతుల కన్ను

» ఎత్తుకెళ్లకుండా ప్లాస్టిక్ కవర్ల చుట్టి రక్షణ చర్యలు

భైంసా, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుత వినాయక చవితి వేడుకల్లో కోతుల బెడద అధికమయింది. పలు ప్రాంతాల్లోని మండలీల్లో విగ్రహాల చేతిలో పెట్టిన లడ్డూలను ఎత్తుకెళ్లి తినివేసేందుకు కోతులు వస్తుండటంతో నిర్వాహకులు అవస్థలు పడుతున్నారు. అయితే లడ్డూలు కోతుల బారిన పడకుండా ఉండేందుకు మండలీలు ప్రత్యేక చర్యలు చేపడుతున్నాయి.

● **వినూత్న ఆలోచనతో ప్రత్యేక రక్షణ చర్యలు**

మండలీల నిర్వాహకులు వినాయకుని చేతిలో లడ్డూలు కోతుల బారిన పడకుండా ఉండేందుకు గాను వినూత్న ఆలోచనతో ప్రత్యేక రక్షణ చర్యలు చేపట్టారు. విగ్రహాల చేతిలోని లడ్డూలను పారదర్శకమైన ప్లాస్టిక్ కవర్లలో వాటిని చుట్టి పెడుతున్నారు. కోతులకు లడ్డూలు కనబడనీయకుండా, వాటి బారిన పడకుండా ఉండేలా జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు.అంతేకాకుండా కోతులు ఎత్తికెళ్లేందుకు యత్నించిన వాటి చేతికి చిక్కకుండా ఉండేందుకు గాను దారంతో లడ్డూను వినాయకుని చేతికి కట్టివేసి సురక్షిత పకడ్బందీ చర్యలకు ఉపక్రమించారు.



భైంసాలో వినాయకుని చేతిలోని లడ్డూను ప్లాస్టిక్ కవర్‌తో చుట్టి దారంతో కట్టిన మండలి సభ్యులు

కోతకు గురైన రోడ్డు

● పట్టించుకోని అధికారులు



గుడిహత్నూర్‌లో కోతకు గురైన రోడ్డు

గుడిహత్నూర్ రూరల్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని పాత జాతీయ రహదారి కోతకు గురైంది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వాగు ఉప్పొంగి ప్రవహించడంతో వరద నీటితో కోతకు గురి కాగా ఇటు గా వెళ్లి వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు. రోడ్డు కోతకు గురైన సంబంధిత ఆర్అండ్‌బీ అధికారులు పట్టించుకోవడం లేద ని స్థానికులు ఆరోపిస్తున్నారు. రాకపోకలు సాగించే వాహనదారులు అనే క ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డు కోతకు గురై పదిహేను రోజు లు గడుస్తున్నా సంబంధిత అధికారులు పరిశీలించిన దాఖలాలు లేవని వాహనదారులు పేర్కొంటున్నారు. రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు కూ డా చేయలేదంటున్నారు. రాత్రి సమయంలో అంధకారంగా ఉండడంతో ఈ రోడ్డుపై నుంచి పెద్ద ప్రమాదం జరగవచ్చని వాహనదారులు జంకుతున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి రోడ్డును బాగు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

విద్యుత్ తీగలను తాకిన చెట్టుకొమ్మలు



ఉట్నూర్‌లోని వజీర్‌పురలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలు

ఉట్నూర్, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి):చెట్టు కొమ్మలు కరెంటు తీగలకు తగిలితే కరెంటు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ అధికారులకు తెలిసిన చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి. ఉట్నూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్‌చౌక్ నుం చి వజీర్‌పుర వెళ్లే మార్గంలో కరెంటు తీగలకు చెట్టుకొమ్మలు తగిలి మిరుగులు వచ్చి అగ్గి లాగ మెరుపులు వ స్తున్నాయని వజీర్ పురవాసులు తెలిపారు. వర్షాకాలం కంటే ముందే ట్రాన్స్‌కో అధికారులు ట్రీ కటింగ్ కార్యక్రమాలు చేపట్టాల్సి ఉన్న నిర్లక్ష్యం చేశారని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు జోక్యం చేసుకొని చెట్టుకొమ్మలు తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.


గిజిగాడు గూడు.. ఆకర్షణ చూడు

ఇచ్చోడ, ఆగస్టు, 31 (ఆంధ్రజ్యోతి): ప్రకృతి ఇంజనీర్లుగా పిలవబడే ఈ గిజిగాడు తుమ్మ చెట్టు కొమ్మ చివరి భాగంలో అత్యంత అద్భుతమైన గూళ్లను నిర్మించడం విశేషమంటూ పలువురు కొనియాడారు. ఉదయపు నడకకు వెళ్తున్న వారు గూళ్లలోని పక్షులు చేసే శబ్దాలతో ఆహ్లాదాన్ని పొందుతున్నారు. అటుగా వెళ్తున్న ప్రకృతి ప్రేమికులు వారి సెల్‌ఫోన్లలో గిజిగాడు గూళ్ల చిత్రాలు తీసుకోవడంతో పాటు అందులోని పక్షుల విన్యాసాలను ముచ్చటగా చిత్రీకరిస్తూ ఆనందపడుతున్నారు.



దుబార్‌పేట్ గ్రామంలో చెట్టుకు వేలాడుతున్న గిజిగాడు పక్షుల గూళ్లు

ఆంధ్రజ్యోతి
andhrajyothy.com
ఆదిలాబాద్
జిల్లా వార్తలు
5
సోమవారం 1 సెప్టెంబరు 2025



పాఠకులకు గమనిక

భారీ వర్షాలతో రోడ్డు, రైల్వే మార్గాలు దెబ్బతిన్న విషయం తెలిసిందే. ఈ కారణంగా ఆదివారం మ్యాగజైన్‌ను అందించలేకపోయాం. సెప్టెంబరు 1, 2025 సోమవారం సంచికతో సండే మ్యాగజైన్‌ను అందుకోగలరు. - మేనేజ్‌మెంట్

మంత్రిని కలిసిన ఎమ్మెల్యే బొజ్జు

ఉట్నూర్, ఆగస్టు 31(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లాలోని కవ్వాల్ టైగర్‌జోన్ నుంచి భారీ వాహనాలకు అనుమతులు ఇవ్వడంతో ఆదివారం అటవీ శాఖ మంత్రి కొండ సురేఖని హైదరాబాద్‌లోని అసెంబ్లీ చాంబర్‌లో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జుపటేల్ కలిసి ధన్యవాదాలు తెలిపారు. గత కొన్ని ఏళ్లుగా కవ్వాల్ టైగర్‌జోన్ గుండా భారీ వాహనాలకు అనుమతులు లేకపోవడంతో జన్నారం, కడెం, ఉట్నూర్, దండేపల్లి తదితర మండలాల వ్యాపారస్థులు, ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొన్నారని అన్నారు. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షలను నెరవేర్చినందుకు ఈ సందర్భంగా మంత్రికి ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఆదివాసీల సమస్యలను కూడా మంత్రికి వివరించారు. దీంతో మంత్రి సమస్యలు పరిష్కరించే విధంగా చూస్తానని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే బొజ్జుపటేల్ తెలిపారు.

నిత్యావసర సరుకుల అందజేత

ఇచ్చోడ, ఆగస్టు 31(ఆంధ్రజ్యోతి): ఇటీవల భారీ వర్షాలకు మండల కేంద్రంలోని లోతట్టు ప్రాంతాల్లో ఉన్న పలువురి ఇళ్లలోకి వరద నీరు భారీగా చేరడంతో నిత్యావసర సరుకులు పూర్తిగా నేలమట్టమయ్యాయి. దీంతో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ చొరవతో హైదరాబాద్‌కు చెందిన బాల వికాస్ స్వచ్ఛంద సంస్థ వరద బాధితలకు రూ.2500 విలువ గల 50 నిత్యావసర సరుకుల కిట్‌లను ఆదివారం వరద బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నిమ్మల ప్రీతంరెడ్డి, బీఆర్ఎస్ మండల కన్వీనర్ ఎనుగు కృష్ణారెడ్డి, డీఎస్పీ రాష్ట్ర నాయకులు అన్నెల లక్ష్మణ్, వజీ ఉపసర్పంచి లోక శీరిష్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ శివకుమార్, రాజేశ్వర్, భూమయ్య, తదితరులు పాల్గొన్నారు.



● ఉట్నూర్‌లోని ఆర్టీసీ డిపో ఇదే..

అలంకారప్రాయంగా.. ఆర్టీసీ డిపో

- ఉట్నూర్ ఆర్టీసీ డిపోను పట్టించుకోని ఉన్నత అధికారులు
- డిపోలో 14 అద్దె బస్సులు
- పల్లెలకు వెళ్లని పల్లె వెలుగు బస్సులు
- దూరప్రాంతాలకు బస్సులు నడపాలని ఆదివాసీ గిరిజనుల డిమాండ్
- పల్లె వెలుగులే ఎక్స్‌ప్రెస్‌లు..
- డిపోపై తప్పని ఆర్థిక భారం
- గుంతలమయంగా డిపో ఆవరణ

ఉమ్మడి జిల్లాలోని గిరిజన గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యం అందుబాటులోకి తేవడానికి ఏర్పాటు చేసిన ఉట్నూర్‌లోని ఆర్టీసీ డిపో అలంకారప్రాయంగానే మిగిలిపోతుంది. ప్రజాసేవయే మాకర్తవ్యం అంటూ నినాదాలు పలుకుతున్న ఆర్టీసీ ఉన్నతాధికారులు ఉట్నూర్ డిపోను ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ఫలితంగా ఏజెన్సీలోని గిరిజన గ్రామాలకు రోడ్డు సౌకర్యాలు ఉన్నా.. రవాణా సౌకర్యాలు అంతంత మాత్రంగానే ఉన్నాయి.

ఉట్నూర్, ఆగస్టు 31(ఆంధ్రజ్యోతి): 1996లో గిరిజన గ్రామాల ప్రజలకు బస్సులు అందుబాటులోకి తేవడానికి ప్రభుత్వం ఆర్టీసీ డిపోను ఉట్నూర్‌లో ఏర్పాటు చేసింది. నష్టాల సాకుతో 2007లో డిపోను ప్రభుత్వం ఎత్తివేసింది. దీంతో ఉట్నూర్ ఏజెన్సీ ప్రాంతాల ప్రజలు డిపో పునరుద్ధరించాలని ఉద్యమాలు చేయడంతో అనాటి ప్రజాప్రతినిధుల జోక్యంతో ప్రభుత్వం 2010లో డిపోను పునరుద్ధరించింది. డిపో ఏర్పాటు సమయంలో 43 సర్వీసులు ఉన్నా.. ఉట్నూర్ డిపోలో ఉన్నతాదికారులు బస్సులను తగ్గిస్తూ వచ్చారు. 12 ఏళ్ల క్రితం డీఎంగా ఉన్న పూసల సత్యనారాయణ ఉద్యోగ విరమణ చేసిన నాటి నుంచి ఆర్టీసీ ఉన్నతాధికారులు తిరిగి మరో డీఎంను నియమించడంలో విఫలమయ్యారు. కొత్త డీఎంను ఏర్పాటు చేయకుండా ఆదిలాబాద్ డీఎంను ఇన్‌చార్జీగా డీఎంగా నాటి నుంచి నేటి వరకు కొనసాగిస్తుండడంతో అక్కడి డీఎంలు ఆదిలాబాద్ డిపో ఆర్థికంగా ఎదగడానికి ప్రయత్నిస్తుండడంతో ఉట్నూర్ డిపోకు ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. అంతేకాకుండా సంబంధిత ఆర్టీసీ ఉన్నతాధికారులు ఉట్నూర్ డిపోపై శీతకన్ను వేయడంతో నష్టాల సాకుతో డిపో ఎత్తివేసే కుట్రలు చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.

● స్క్రాప్‌గా మారిన ఉట్నూర్ డిపో బస్సులు



మూలనపడ్డ పలు బస్సులు

ఉట్నూర్ ఆర్టీసీ డిపోలో 28 ఆర్డినరీలు ఉండగా.. ఆరు సూపర్ లగ్జరీలు ఉన్నాయి. అందులో 14 అద్దె బస్సులే కాగా మిగతావన్నీ ఆర్డినరీ సర్వీసులే. ఇప్పటికే డిపోలో 0015, 0376, 2885 బస్సులు చెడిపోయి మూలన పడి ఉన్నాయి. ఆదిలాబాద్

(తరువాయి 6వ పేజీలో....)

దూర ప్రాంతాలకు సర్వీసులు నడిపించాలి

: అంజాద్‌కాన్, సామాజిక కార్యకర్త, ఉట్నూర్



ఉమ్మడి జిల్లాకు ప్రధానకేంద్రంగా ఉన్న ఉట్నూర్ డిపో ద్వారా దూర ప్రాంతాలకు బస్సు సర్వీసులు నడిపించాలి. ఉన్నతాధికారులు డిపో నిర్వహణపై శ్రద్ధ చూయించి డిపో అభివృద్ధికి కృషి చేయాలి.

రెగ్యూలర్ డీఎంను నియమించాలి

: రితేష్ రాథోడ్, బీజేపీ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు



ఉట్నూర్‌లోని ఆర్టీసీ డిపోకు పూర్తికాలం డిపో మేనేజర్‌ను నియమించాలి. ఇన్‌చార్జీ డీఎంలతో డిపో అభివృద్ధి కుంటుపడుతుంది. ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జుపటేల్ డిపోకు రెగ్యూలర్ డీఎంను నియమించేలా ప్రయత్నించడంతో పాటు డిపోకు కొత్త బస్సులను కేటాయించేలా చూడాలి.



వినాయక మండపం వద్ద పూజలు చేస్తున్న ఎస్పీ అఖిల్ మహాజన్

గణపతి ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి : ఎస్పీ

ఆదిలాబాద్ టౌన్, ఆగస్టు 31(ఆంధ్రజ్యోతి): గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. ఆదివారం ఎస్పీ పట్టణంలోని పలు గణపతి మండపాలను దర్శించుకున్నారు. సార్వజనిక్ గణేష్ మండల్, శ్రీసాయి రాజ్ గణేష్ మండల్‌తో పాటు రిమ్స్‌లోని వినాయక మందిరాన్ని, ధోబి కాలనీ వద్ద గల గణపతి మండపాలను సందర్శించి యువతకు పలు సూచనలు చేశారు. సీసీ కెమెరాల ప్రాధాన్యతను తెలియజేసి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సరైన సమయంలో నిమజ్జనం, శోభాయాత్రను పూర్తి చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. ఉత్సవాల్లో డీజేలకు, లేజర్ లైట్లకు, పేపర్లు చల్లే యంత్రాలకు అనుమతులు లేవని స్పష్టం చేశారు. గణపతి మండపాల వద్ద పాయింట్ బుక్కులను పరిశీలించారు. వినాయక మందిరంలో పూజలు జరిపి గోసేవలో పాల్గొన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ ఎల్.జీవన్ రెడ్డి, పట్టణ సీఐలు బి.సునీల్ కుమార్, కె.నాగరాజు, కర్ర స్వామి, కే.ఫణి ధర్, పోలీస్ సిబ్బంది, హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు బొంపల్లి హన్మాండ్లు, సమితి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

● ఉద్యోగ విరమణ పొందిన వారికి ఎస్పీ సన్మానం

ఆదిలాబాద్ టౌన్: ఉద్యోగ విరమణ పొందిన అధికారులు ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. పోలీసు శాఖలో ఉద్యోగ విరమణ పొందిన ఏఎస్ఐలు ముంతాజ్ అహ్మద్, ఎస్.దిలీప్‌ను జిల్లా క్యాంపు కార్యాలయానికి ఆహ్వానించి కుటుంబ సభ్యుల సమక్షంలో సన్మానించారు. కుటుంబీకులను సైతం సన్మానించి బహుమతులు అందించారు. ఇరువురు అధికారులు 35 ఏళ్లకు పైబడి పోలీసు వ్యవస్థకు సేవలందించారని అన్నారు. కార్యక్రమంలో సీసీ కొండరాజు, పోలీసు అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు, సిబ్బంది వామన్, తదితరులు పాల్గొన్నారు.



ఉప్పొంగి ప్రవహిస్తున్న కోట వాగు

భారీ వర్షంతో ఉప్పొంగిన వాగులు

బోథ్, ఆగస్టు 31(ఆంధ్రజ్యోతి): బోథ్, సోనాల మండలాల్లో ఆదివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. ఆయా వాగుల ఎగువ ప్రాంతంలో వర్షం భారీగా కురవడంతో సో నాల మండలంలోని కోట వాగు ఉప్పొంగి ప్రవహించింది దీంతో పొలాల నుండి వచ్చే రైతులకు అంతరాయం కలిగింది. దాదాపు రెండు గంటల పాటు వాగు పొంగడంతో ఇబ్బందులకు గురయ్యారు. మరోవైపు బోథ్ మండలంలోని దన్నూర్ గ్రామం సమీపంలోని వాగు ఉప్పొంగి ప్రవహించింది. దీంతో ఆయా గ్రామాల ప్రజలు దాటేందుకు ఇబ్బందులకు గురయ్యారు.

మహిళలకు 90 రోజుల శిక్షణ

ఉట్నూర్, ఆగస్టు31 (ఆంధ్రజ్యోతి): ఉచిత శిక్షణతో ఉద్యోగ మరియు ఉపాధి అవకాశాలు విజన్ ఇండియా ప్రోగ్రాంలో భాగంగా నిరుద్యోగ మహిళకు, యువతులకు ఉచిత వృత్తి విద్యా శిక్షణ పాటు నైపుణ్యాలు పెంపొందించి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించబడునని ఉట్నూర్ ఐటీఐ ప్రిన్సిపల్ శ్రీనివాస్‌రొడ్డ తెలిపారు. ఆటోమెటివ్ షోరూంకు హోస్ట్, ఆటోమోటివ్ సపోర్ట్ టెక్నిషిన్‌ల శిక్షణకు 90 రోజులు ఉంటాయన్నారు. ఉత్తమ శిక్షణ, కంప్యూటర్ శిక్షణ, వ్యక్తిత్వ వికాస తరగతులు, క్రీడలు వారంత పక్షాంతా, మసంత పరీక్షలు, స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు ఉంటాయన్నారు. ఆధార్‌కార్డు, విద్యార్హత ధృవీకరణ పత్రాలు, రేషన్‌కార్డు, పాస్‌పోర్టు సైజు ఫోటోలతో 18 నుంచి 30 సంవత్సరాల లోపు వారు, ఉట్నూర్ మండల కేంద్రంలోని కొమురంభీం ప్రాంగణంలో ఉన్న ఐటీఐకి రావాలన్నారు. అదనపు వివరాల ఓసం ఫోన్ నెంబర్లలో 7989082259,9177998599 సంప్రదించాలన్నారు.

ఎమ్మెల్యే ఆదేశాలతో మరమ్మతులు

భీంపూర్, ఆగస్టు 31(ఆంధ్రజ్యోతి): మండలంలోని టెక్డి రాంపూర్ రహదారిపై ఉన్న కల్వర్టు వర్షాలు వరదల మూలంగా దెబ్బతిన్నది. దీంతో టెక్డి రాంపూర్, గుబిడి గ్రామాలకు రవాణా సౌకర్యాలు కష్టం మారింది. అలాగే రేషన్ సరకులు కూడా తీసుక పోవడం ఇబ్బంది అయ్యింది. ఈ విషయం తెలిసి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అక్కడ తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని బీఆర్ఎస్ నాయకులను ఆదేశించారు. దీనితో ఆదివారం బీఆర్ఎస్ యువ నాయకుడు కపిల్ యాదవ్ స్పందించి మరమ్మతులు చేయించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సోషియల్ మీడియా అధ్యక్షుడు మేకల ప్రవీణ్, మాజీ ఎంపీటీసీ రెడ్డి రమేష్, మాజీ సర్పంచ్ గంగారం, తదితరులు పాల్గొన్నారు.



టెక్డి రాంపూర్ కల్వర్టు వద్ద మరమ్మతులు చేస్తున్న దృశ్యం

రాహుల్‌గాంధీ వ్యాఖ్యలపై భగ్గుమన్న బీజేపీ శ్రేణులు

● జిల్లా కేంద్రంలో ఉద్రిక్తతకు దారి తీసిన నిరసన



ఆదిలాబాద్‌లో పోలీసులు, బీజేపీ నేతల మధ్య తోపులాట

ఆదిలాబాద్ టౌన్, ఆగస్టు 31(ఆంధ్రజ్యోతి): బీహార్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన ఓటరు అధికార యాత్రలో ఆ పార్టీ నేత ప్రధాని నరేంద్ర మోదీతో పాటు ఆయన తల్లిపై అగౌరవ వ్యాఖ్యలు చేశారని బీజేపీ నేతలు మండిపడ్డారు. కాంగ్రెస్ తీరుపై నిరసనలు చేపట్టాలన్న పార్టీ పిలుపులో భాగంగా జిల్లాకేంద్రంలో ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మానంద్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి బాబు జగ్జీవన్ రాం చౌక్‌లో నిరసన తెలిపేందుకు నేతలు రాగా... అప్పటికే పోలీసులు పెద్దఎత్తున మోహరించారు. ఇదే క్రమంలో రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను దహనం చేసేందుకు బీజేపీ శ్రేణులు యత్నించగా... డీఎస్పీ జీవన్ రెడ్డి, సీఐలు సునీల్ కుమార్, నాగరాజు, పోలీసులు వారిని అడ్డుకున్నారు. దిష్టిబొమ్మను లాక్కునే క్రమంలో ఇరువురి మధ్య తోపులాట జరిగింది. ప్రపంచ దేశాలు ప్రధాని పాలనను గౌరవిస్తున్న సమయంలో కాంగ్రెస్ నేతలు మాత్రం ఆయన తల్లిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మానంద్ అన్నారు. వెంటనే రాహుల్ గాంధీ ఈ విషయంలో క్షమాపణలు చెప్పాలని, హుందాగా రాజకీయాలు చేయాలన్నారు. ధర్నాలో నేతలు పాయల్ శరత్, వేద వ్యాస్, దినేష్ మాటోలియా, ముకుంద్, దయాకర్ పాల్గొన్నారు.

కాగా, కాంగ్రెస్ అగ్ర నాయకులు ప్రధాని నరేంద్ర మోదీ మాతృమూర్తిని కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం సరికాదని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సుహాసిని రెడ్డి అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నిరసన చేపట్టేందుకు బీజేపీ శ్రేణులు సిద్ధం కాగా.. కైలాష్ నగర్‌లోని ఆమె నివాసంలో పోలీసులు హౌజ్ అరెస్ట్ చేశారు. ప్రజాస్వామ్య దేశంలో నిరసన తెలిపే హక్కును సైతం కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వడం లేదని సుహాసిని రెడ్డి అన్నారు.

ఉట్నూర్: ఏఐసీసీ నాయకులు రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి నరేంద్రమోదీ పట్ల చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మండల కేంద్రంలోని అంబేద్కర్‌చౌరస్తాలో భారతీయ జనతా పార్టీ నాయకులు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రాహుల్‌గాంధీ చిత్రపటం దహనం చేయడానికి బీజేపీ నాయకులు యత్నించగా పోలీసులు సీఐ మడావి ప్రసాద్ ఆధ్వర్యంలో అడ్డుకున్నారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు కందుకూరి రమేష్, దావులే బాలాజి, బింగి వెంకటేశ్‌లు మాట్లాడారు. సాల్గరే రవీందర్, సట్ల అశోక్, చింతల రమణ, చిక్రం మాణిక్‌రావు, శ్రీకాంత్, కాలేరిగంగాధర్, కనకవిజయ్, కుటికల రమేష్, అరవింద్, తదితరులున్నారు.

జైనథ్: దేశంలోని బిహార్ రాష్ట్రంలో ఎన్నికల సభలో కాంగ్రెస్ అధినేత రాహుల్‌గాంధీ ప్రధాన మంత్రి మోదీ తల్లిపై అనుచిత వాఖ్యల పై రాహుల్‌గాంధీ దేశ మహిళలోకానికి క్షమాపణ చెప్పాలని బీజేపీ జైనథ్ మండల అధ్యక్షులు లోకకరుణాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. రాహుల్‌గాంధీ వ్యాఖ్యాలకు నిరసనగా ఆదివారం బీజేపీజైనథ్ మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక జైనథ్ బస్టాండ్ వద్ద గల అంతరాష్ట్ర రహదారి పై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.

సిరికొండ రూరల్: బీహార్ ఎన్నికల్లో ఓటర్ అధికార్ యాత్ర పేరుతో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన యాత్రలో దేశ ప్రధాని నరేంద్ర మోదీ తల్లిని దూషిస్తూ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మండల కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద బాజపా నాయకులు ఆదివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రాహుల్ గాంధీ దిష్టి బొమ్మను దహనం చేస్తుండగా.. పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు బోయిన్ వాడ్ అమోల్ మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్సై నట్లపల్లి పూజ, మాజీ ఎంపీపీ పెందూర్ అమృత్ రావ్, మాజీ కో ఆప్షన్ మెంబర్ కాగ్నే మాణిక్ రావ్, మాజీ సర్పంచ్ పెందూర్ భగవంత్ రావ్, గంగాధర్, నాందేవ్, అంకుష్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

బోథ్: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీహార్ రాష్ట్రంలో రాహుల్ గాంధీ చేపట్టిన పాదయాత్రలో ఆయన అనుచరుడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాతృమూర్తి పట్ల మాట్లాడిన వ్యక్తిపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బోథ్ మండల కేంద్రంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ కన్వీనర్ బి. రవీందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడిన మాటలు సభ్య సమాజం గమనిస్తుందన్నారు. ఇష్టానుసారంగా మాట్లాడితే ఆ నాయకులకు ప్రజలు తగు బుద్ధి చెబుతారన్నారు.



అస్వస్థకు గురైన ఆదివాసీ మహిళలను తడకలపై మోస్తున్న ఆదివాసీలు

వైద్యం కోసం ఆదివాసీల అవస్థలు

నార్నూర్ రూరల్, ఆగస్టు 31(ఆంధ్రజ్యోతి): ఏజెన్సీ గిరిజన ప్రాంతాలలో నివాసం ఉన్న ఆదివాసీ గ్రామాలకు ఇప్పటికీ రోడ్లు లేక వారి పరిస్థితి ఇబ్బందిగానే ఉంది. ఆదివారం మండలంలోని కొత్తపల్లి కొలంగూడ దగ్గర ఉన్న బొజ్జ గూడ గ్రామానికి చెందిన ఆత్రం సొంబాయి అస్వస్థకు గురి కావడంతో పక్కన ఉన్న పంట పొలం దగ్గర పనులు చేస్తున్న భీంపూర్ గ్రామానికి చెందిన దిలిపి హుటా హుటిన అక్కడకు వెళ్లి 108 అంబులెన్స్‌కు ఫోన్ చేశారు. అట్టి గ్రామానికి వాహనం వెళ్లడానికి దారి లేనందున రోడ్డుపై నిలిపివేశారు. రెండు కిలోమీటర్ల మేరకు రెండు కర్రలపై తడక కట్టి దానిపై బాధిత మహిళను నలుగురు తీసుకు వచ్చారు. ఇంత అవస్థలు పడుతున్నా.. మా గ్రామానికి రోడ్డు, ఇతర సౌకర్యాలు లేవు అంటూ గ్రామస్థులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే సమస్యలు పరిష్కారం చేయాలని ఆదివాసీ గిరిజనులు కోరుతున్నారు.



డప్పు వాయిద్యాల మధ్య సాగుతున్న నిమజ్జన కార్యక్రమం

వినాయక నిమజ్జనంలో డీజేకు స్వస్తి

● బోథ్‌లో డప్పు వాయిద్యాలతో ఊరేగింపు

బోథ్, ఆగస్టు 31(ఆంధ్రజ్యోతి): ఈసారి గతంలో ఎన్నడూ లేని విధంగా డీజేలపైన పోలీసులు ఆంక్షలు విధించడంతో ప్రజలు సహితం మద్దతుగా నిలిచారు. డీజేల వల్ల జరిగే అనర్థాలను ప్రజలకు చెప్పడంతో యువజన సంఘాల వారు గణేష్ నిమజ్జన ఉత్సవాన్ని డప్పు వాయిద్యాలతో చేపడుతున్నారు. ఆదివారం మండల కేంద్రంలోని న్యూ హనుమాన్ గణేష్ మండపం వారు ఆదివాసీ గిరిజన గ్రామమైన జీడిపల్లి డప్పు వాయిద్యకారులను పిలిపించి నిమజ్జనం గావించారు. కార్యక్రమం ప్రశాంతంగా కొనసాగడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

● డీజేలకు అనుమతి లేదు : బోథ్ సీఐ

బోథ్: గణేష్ నిమజ్జన ఉత్సవాన్ని ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని బోథ్ సీఐ వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఆదివారం ఆయన మండలకేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ నిబంధనల ప్రకారం నిమజ్జనం పూర్తి చేసుకోవాలన్నారు. ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాన్ని ముగించుకోవాలని యువజన సంఘాల వారికి ఇప్పటికే వివరించడం జరిగిందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

● అనుమతులు లేని డీజేలు పోలీస్ స్టేషన్‌కు తరలింపు

బోథ్: ప్రభుత్వం డీజేలపై ఉక్కు పాదం మోపింది. గణేష్ నిమజ్జనం ఉత్సవాల సందర్భంగా డీజేలను వినియోగించవద్దని, వినియోగించిన రెండు బాక్సులకే పరిమితం కావాలని ఆదేశాలు జారీ చేశారు. అయితే ఆదివారం మండలకేంద్రంలో కల్లూరు వినాయక నిమజ్జనంలో మండపం వారు రెండు బాక్సులతో పాటు ఊపర్లను ఏర్పాటు చేసి గణేష్ నిమజ్జనం ఉత్సవంలో డీజేలను వినియోగించడంతో స్థానిక సీఐ వెంకటేశ్వరరావు డీజేలను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. జిల్లా ఉన్న తాధికారుల ఆదేశాల మేరకు డీజేలను పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. అంతేగాక పాట్నాపూర్ వెళ్లే డీజేను పోలీసులు అడ్డుకొని ఊపర్ బాక్సులు తొలగించారు. నిబంధనలు అతిక్రమిస్తే కేసులు తప్పవని ఈ సందర్భంగా సిఐ డీజే నిర్వాహకులకు తెలిపారు.

'గంగ'కు తరలిన బొజ్జ గణపయ్యలు

గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం జిల్లాలో పలు చోట్ల గణనాథుల ప్రతిమలను నిమజ్జనం చేశారు. అదేవిధంగా.. కొన్నిచోట్ల బొజ్జ గణపయ్యలు ప్రత్యేక పూజలు అందుకుంటుండగా.. మరికొన్ని చోట్ల మండపం వద్ద అన్నదాన కార్యక్రమం చేపట్టారు.



ఆదిలాబాద్‌లో నిమజ్జనానికి తరలుతున్న మురళీకృష్ణ ఆలయంలో ప్రతిష్ఠించిన లంబోదరుడు



బోథ్‌లో ఎడ్ల బండిపై నిమజ్జనానికి తీసుకు వెళ్తున్న కైలాస్ టేకిడి శివాలయంలోని గణేషుడు



ఇంద్రవెల్లిలో భక్తుల ప్రత్యేక పూజలు అందుకుంటున్న గణనాథుడు



ఇచ్చోడ అయ్యప్ప ఆలయంలో భజనలు చేస్తున్న భక్తులు